ప్రజాశక్తి

Vol. 1, no. 299

(Oct. 5, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 299

(Oct. 5, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No 4486

12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 5-10-46 శనివారం [సంచిక 299

ఒంగోలువద్ద ఘోరమైన రైలుప్రమాదం

28 గురి మరణం, 70 మందికి గాయాలు

మద్రాసు, అక్టోబరు 4

"నిన్నరాత్రి మద్రాసులో బయలుదేరిన కలకత్తా మెయిలు రాత్రి గం. 12-30 లకు ఒంగోలు స్టేషనువద్ద గూడ్సుబండి ఇంజనుతో ఢీకొంది. మెయిలుబండి ఇంజను, మొదటి రెండు పెట్టెలు ధ్వంసం అయినాయి. డ్రైవరు మరణించాడు. 28 గురు ప్రయాణీకులు చనిపోయారు. 70 మంది గాయపడ్డారు." అని ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే మానేజరు ప్రకటిస్తున్నారు.

అనధికార వార్తలద్వారా చనిపోయినవారు 70 వరకు వుంటారనీ, 300 మంది వరకు గాయపడి వుంటారనీ తెలియవస్తూంది.

జమీందారీ రైతులమీద 144 సెక్షను

వీరవల్లి జమీందారుకు స్థానికాధికారుల మద్దతు

తీడిగుంట, అక్టోబరు 3

నిడదవోలు పోలీసు సబ్ఇన్‌స్పెక్టరు జమీందారులయొక్క, మొఖాసాదార్లయొక్క, అండచేరి, పేదరైతుల్ని, వ్యవసాయకూలీల్ని నానా యాతనలు పెడుతున్నాడు.

29-9-46 న ఇతడు తీడిగుంటగ్రామం (వీరవల్లి ఎస్టేటు) వచ్చాడు. కూలీపేటల మీదపడి, కనబడినవారినందరినీ తిడుతూ, కొడతాననీ కేసులు పెడతాననీ, బెదరించడం సాగించాడు.

మనిషి 15 రు 25 ల చొప్పున లంచం ఇమ్మని నిర్బంధించాడు. కొందరివద్ద వసూలు చేశాడు. ఇవ్వనివారిని జైలుకు పంపుతానని బెదరించాడు. పేదరైతుల్ని వ్యవసాయ కూలీల్ని ఇలా బెదరించి, వారి భూములను మొఖాసాదార్లకు, జమీందార్లకు ఒప్పచెప్పడం ఇతని ఉద్దేశం.

రైతుసేవకులపై 144 సెక్షన్

తీడిగుంటలో సుమారు 50 యకరాల లంకభూమిని ఇదివరలో జమీందారు పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు కవులుకు యిచ్చారు. కౌలుదార్లచట్టంవల్ల జమీందారుకు కంగారు పుట్టింది. దౌర్జన్యంగా కౌలుదార్లను తొలగించ ప్రయత్నించాడు. కాని, సాధ్యంకాలేదు. అధికార్లను పట్టుకొని, 2-10-46 న కౌలుదార్ల పైన, రైతు సేవకులపైన (దేవరకొండ సుబ్బారావు, అన్నే వెంకటేశ్వరరావు, సరిపల్లి నరసింహరాజుగారలు) 144 వ సెక్షను జారీ చేయించాడు. 2 చోట్ల ఈ సెక్షను అమల్లో వుంటుంది.

కానూరులంక రైతులపైకూడా ఇలాగే 144 వ సెక్షను జారీ చేయడం పాఠకులకు తెలిసిన విషయమే.

కామ్రేడ్ కొరపాటికి సంకెళ్ళు

పెద్దాపురం, అక్టోబరు 3

మునిసిపల్ కార్మికుల సమ్మె సందర్భంలో అరెస్టుచేయబడిన కామ్రేడ్ కొరపాటి పట్టాభిరామయ్యను నిన్న కోర్టు విచారణకై ఇక్కడికి తీసుకొచ్చారు. ముగ్గురు పోలీసులు చేతులకు సంకెళ్ళువేసి, నెత్తిపై మూటపెట్టి సామర్లకోటనుండి పెద్దాపురం వరకు, మూడు మైళ్ళు, నడిపించుకొని తీసు

కాంగ్రెసు అధికారంలోఉండగా, పోలీసులు రాజకీయ ఖైదీలపట్ల అవలంబించే విధానం ఇలా ఉంది.

పందలపాక కార్మికులు సమ్మెను విరమించారు

కాని యజమాని మిల్లు తెరవలేదు

పందలపాక, అక్టోబరు 3

పందలపాక కార్మికసంఘం జనరల్ బాడీలో ఈ రోజున 28 రోజులనుండి సాగుతున్న సమ్మె నాపుచేయాలని తీర్మానించారు. ప్రజల యిబ్బందిని, చేనేత కార్మికుల నూలు కొరతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మధ్యవర్తిని నియమించుటచే సమ్మెలు అపుచేయాలని మిగతా కోర్కెలవిషయమై లేబర్ కమీషనర్ నిర్ణయించాలని తీర్మానించారు.

కాని, తమ లాభాలే ప్రధానంగా ఎంచుతూ యజమానులు మిల్లుతెరువ నిరాకరిస్తున్నారు. యూనియన్ పంపిన ఉత్తరాన్ని అందుకో నిరాకరించారు. 2 వ తేదీ ఉదయం కార్మికులంతా బారులుతీరి, జెండాలతోను, నినాదములతోను, ఊరేగింపుగావెళ్ళి మిల్లు గేట్లు తెరవవలసిందని డిమాండుచేశారు. కాని యజమానులు అంగీకరించలేదు. కార్మికులంతా సమావేశమై యజమానుల మొండితనాన్ని విరసిస్తూ, ప్రభుత్వం వెంటనే కలుగచేసుకోవాలని కోరుతూతీర్మానించారు. నూలు ఉత్పత్తిని భంగపరిచేది యజమానులా, కార్మికులా? పాఠకులే ఊహించుకొనగలరు.

బర్మాలో ప్రభుత్వోద్యోగుల సమ్మె ముగిసింది

బ్రిటిష్ పాలకవర్గంఎత్తు పారింది

రంగూన్, అక్టోబరు 3

బర్మాలో సమ్మెచేస్తున్న 20,000 మంది ప్రభుత్వోద్యోగులు, 3 వేల మంది పోలీసులు సమ్మెను విరమిస్తూ తీర్మానించారు.

బర్మాలో ప్రజా వెల్లువను అణచడంకోసం అంగసాన్ వంటి ప్రజానాయకుల్ని తాత్కాలిక ప్రభుత్వంలో దూర్చాలని సామ్రాజ్యవాదులు ఎత్తు ఎత్తారు. ఆ ఎత్తుబాగా పారింది.

కాంగ్రెస్ - లీగు విభేదాలేమీ సర్దుబాటు కాలేదు

ఢిల్లీ సంప్రతింపుల పరిస్థితి

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 3

ఇతర విలేఖరుల వార్తలు ఎంత ఆశాజనకంగా ఉన్నప్పటికి, ఇక్కడి పరిస్థితి ఏమాత్రం మారలేదు. సమాధానం కుదిరిన సూచనలేవీ లేవు. జిన్నా వేవెల్ సంప్రతింపులగూర్చి ఇంతకన్నా చెప్పవలసిందిలేదు. భోపాలు నవాబు రాయబారాలవల్ల, లీగు పోరాట నిర్ణయం మార్చుకొనే పరిస్థితి ఏర్పడిందా అని ఒక ప్రముఖ ముస్లింలీగు నాయకుని అడగ్గా 'అలాంటిదేమీలే'దన్నాడు.

ఏ అంశాలమీద చిక్కులు ఏర్పడుతున్నవో తెలీదుగాని సంప్రతింపుల ఫలితం ప్రకటించేందుకు మరి కొంత ఆలస్యం కావచ్చును. సంప్రతింపులు సాగేకొద్దీ కాంగ్రెస్ లీగుల మధ్య విభేదాలు పెరిగిపోతున్నట్లు మాత్రం కనిపిస్తున్నది.

బహుశా జిన్నా, పార్లమెంటులో భారతదేశ చర్చ జరిగేవరకు, ఆగినా ఆగవచ్చును.

లీగు తాత్కాలిక ప్రభుత్వంలో చేరితే, తమ అధికారం తగ్గుతుందని, వైస్రాయి లీగు సభ్యులతో చేరి తమ కార్యక్రమానికి ఆటంకం కల్గించవచ్చునని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నారు.

ఇప్పుడు నెహ్రూ ప్రభుత్వం ప్రారంభించిన పరిపాలనావిధానాన్ని, లీగుప్రభుత్వంలో చేరడంవల్ల మారుతుందేమోనని కాంగ్రెసు నాయకులు అనుమానిస్తున్నారు.

లీగు సభ్యులిప్పుడైనా రావచ్చునని వైస్రాయి ప్రకటించినప్పుడే, కాంగ్రెసువాదులు తమ స్వతంత్ర పోరాటమార్గం మాని, అధికారంలోకి రావటంమూలంగా ఇలాంటి చిక్కులు వస్తాయని గ్రహించవలసింది.

మొత్తంమీద బ్రిటిష్ వైస్రాయి, కాంగ్రెసు లీగులు రెండింటికి మధ్య సలహాదారుగా కూచున్నాడు. కాంగ్రెస్ లీగు నాయకులిద్దరూ. తమ తమ కోర్కెలను బలపరచమంటూ వైస్రాయివేపు చూస్తున్నారు.

★

అ. ప్రె. విలేఖరి ఇలా తెలుపుతున్నాడు; కాంగ్రెసు లీగు సమాధానానికై పనిచేసిన వారందరు, లీగు వర్కింగు కమిటీ సమావేశం కానున్నదని విని సంతృప్తి కనబరుస్తున్నారు. వైస్రాయి లీగుప్రతిపాదనలగూర్చి ఇవ్వనున్నప్రత్యుత్తరంలో కొత్తపరిస్థితి ఏర్పడుతుందని చాలమంది లీగునాయకుల అభిప్రాయం. తిరిగి లీగు తన నిర్ణయాన్ని మార్చుకొని బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించవలసి వస్తుందని, అందుకనే లీగువర్కింగుకమిటీ సమావేశమవుతున్నదని లీగువర్గాల్లోఅనుకుంటున్నారు.

ఈరోజు కూడ వరుసగా సమావేశాలు కాంగ్రెస్ లీగుబసల్లో రెండింటా సాగుతూనే వున్నవి. ఆజాదు గాంధీజీతో చర్చించాడు. తర్వాత నెహ్రూ, పటేల్ గాంధీజీతో సంభాషించారు. సాయంత్రం, ఆజాదు నెహ్రూలు, భోపాలు నవాబు గాంధీజీని కలుసుకున్నారు. రేపు తిరిగి గాంధీ, నెహ్రూ జిన్నాలను భోపాలు నవాబు కలుసుకుంటారు.

లీగు కార్యాచరణసంఘం పోరాటకార్యక్రమాన్ని పూర్తిచేసిందట. పోరాటమేవస్తే, స్త్రీలు ఏపాత్ర తీసుకోవాలని కమిటీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయం చర్చించేందుకే, స్త్రీల ముస్లింలీగు అక్టోబరు 6 తేదీ సమావేశం కానున్నది.

నెహ్రూ ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించిం

వాషింగ్టన్, అక్టోబ

భారత తాత్కాలిక ప్రభుత్వంతో రాజసంబంధాలు పెట్టుకొనేటందుకై అమె సిద్ధంగా ఉన్నట్లు తెలియజేస్తూ పం జవహర్లాల్ నెహ్రూకు అమెరికా ప్రభు వ్రాసింది. అమెరికా ప్రభుత్వం తర ఇండియా ప్రభుత్వం తరపున అమెరి రాయబారుల్ని పంపడానికి ప్రయత్నా జరుగుతున్నాయి.

తాత్కాలిక ప్రభుత్వంలో సభ్య రాజాజీని, భారతదేశం తరపున అమెరి రాయబారిగా పంపుతారని కొం భావిస్తున్నారు.

హరిజనులకు దేవాలయ ప్రవేశం

నెల్లూరు, అక్టోబ

నిన్న ఇక్కడి వేణుగోపాలస్వామి యందు హరిజనుల ప్రవేశానికి పా సమ్మతించారు. అసెంబ్లీస్పీకరు శివషణ ముగాని పెట్టి గారి అధ్వర్యాన హరిజనులు దేవాలయంలో పూజలు చేశారు.

ఢిల్లీ చర్చల్లో సామ్రాజ్యవాదుల యెత్తులు

ఎలాగో బ్రిటిష్ ప్రణాళికను అమలు జరపడమే వారి ఆశ

జి. అధికారి

జిన్నా వేవెల్ సంప్రతింపులు ఢిల్లీలో సాగుతున్నవి. ఆ సంప్రతింపుల తెరవెనుక నడుస్తున్న తతంగమంతా పరిశీలిస్తే, బ్రిటిష్ ప్రణాళికలో ఉన్న చాణక్యనీతి మరొకతూరి మనకు స్పష్టపడుతుంది.

బ్రిటిషు ప్రణాళికను కాంగ్రెసు లీగులచే అంగీకరింపచేయాలని, సంప్రతింపుల ఆరంభంలో సామ్రాజ్యవాదులు అవలంబించిన పద్ధతినే ఇప్పుడూసాగిస్తున్నారు. కాంగ్రెస్‌కు ఒక మాట, లీగుకు మరొకమాట చెబుతున్నారు.

తమ నాయకులు బహుచక్కగా సంప్రతింపులు నడిపారని కాంగ్రెసువాదులు అనుకుంటున్నారు. బ్రిటిషు సామ్రాజ్యవాదులను, లీగునాయకులను కూడ తమ నాయకులు బోల్తా కొట్టించాలని, స్వతంత్ర సంయుక్త భారతదేశం ఏర్పరచే బ్రిటిష్ ప్రణాళికను ప్రాతిపదికగా చేసుకొని,సమాధానం కుదుర్చుకొన్నారని, కాంగ్రెసువాదులు సంబరపడుతున్నట్లు కనిపిస్తుంది.

కాని ఈ కాంగ్రెస్‌వాదుల ఆశలేవీ యదార్థ పరిస్థితులపై బయలుదేరినవికావు. వీరి ఆశావాదానికి మూలకారణం రాజ్యాంగ పద్ధతుల వల్ల స్వరాజ్యం సాధించగలమన్న భ్రమే. బ్రిటిష్ ప్రణాళికలోని పేరాలకు, వాక్యాలకు న్యాయశాస్త్రరీత్యాకొన్నివ్యాఖ్యానాలుచేసి, దేశ స్వతంత్రం సంపాదించగలమని అపోహపడడమే ఇందుకు కారణం.

బ్రిటిష్‌ప్రణాళికలోని చాణక్యనీతి

బ్రిటిష్ ప్రణాళికలో నిర్దేశించిన రాజ్యాంగ నిర్మాణసభ, కేవలంమన దాస్యానికే ఉద్దేశింపబడిందని మేము పదేపదే నొక్కి చెబుతూ వచ్చాము. కొన్ని రాజీలకు, షరతులకు ఒప్పుకున్నప్పుడే ఈ రాజ్యాంగసభ అమల్లోకి వస్తుంది. అమలుకువచ్చినా, స్వతంత్ర భారతదేశ రాజ్యాంగాన్ని అదినిర్మించలేదు. అసభ నిర్మించే రాజ్యాంగంమూలంగా బ్రిటిష్ అధికారం చెక్కుచెదరదు. హిందూ ముస్లిం తగాదాలతో దేశం ముక్కలు చేయబడుతుంది. సంస్థానాధిపతుల నిరంకుశ ప్రభుత్వం శాశ్వతంగా స్థాపిత మవుతుంది.

కాంగ్రెసు నాయకులు బ్రిటిష్ ప్రణాళికను మొత్తంమీదఅంగీకరించామన్నారు. అందుతో పాటు అందులోని కపటనీతికి వీరు లోనయ్యారు. అందువల్లనే తాత్కాలిక ప్రభుత్వం లోనికి కాంగ్రెసునాయకులు వెళ్ళారు. బ్రిటిష్ ప్రణాళికలో అంతర్గతమైవున్న చాణక్యనీతి పలించింది. లీగు పోరాటం తెస్తానని సహాయనిరాకరణ ఆరంభించింది. అందుతో పాటు దేశమంతా మతకలహాలు రేకెత్తాయి.

సంప్రతింపుల తెరవెనుక సామ్రాజ్యవాదుల నాటకం

కాంగ్రెస్‌ను తాత్కాలిక ప్రభుత్వంలోకి లాగడం కోసమని సామ్రాజ్యవాదులు కొన్ని అంశాలను బుద్ధిపూర్వకంగా అమోదించారు. లీగు బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించి, కాంగ్రెసు నిరాకరించినప్పుడు బ్రిటన్ లీగుకో రైలకు ఇలాగాఅనుకూలత చూపలేదు.

విప్లవ ప్రజాశక్తి విజృంభించి దేశమంతటిని కదిలించివేస్తున్నదని సామ్రాజ్యవాదులు గుర్తించారు. ఆ ప్రజా ఉద్యమాలను అణచాలన్నా, విచ్ఛిన్నపరచాలన్నా, కాంగ్రెస్ నాయకులను కేంద్ర ప్రభుత్వంలోనికి లాగాలని సామ్రాజ్యవాదుల యెత్తు. ఇందుకు, కేవలం ముస్లిం లీగుతో ప్రభుత్వంఏర్పరిస్తే ప్రయోజనం ఉండదనేది స్పష్టమే.

భారత వాంఛమీద 'లండన్‌టైమ్సు'

కాంగ్రెస్ నాయకులను తమ వలలో వేసుకున్న తర్వాత సామ్రాజ్యవాదులు తర్వాతకార్యక్రమం ఆరంభించారు. ఇప్పుడు లీగుకోర్కెలను,సంస్థానాధిపతుల కోర్కెలను, అంగీకరించమనికాంగ్రెస్‌పై ఒత్తిడి తెస్తున్నారు. ఎందుకంటే బానిస చట్టాన్ని తయారుచేసే రాజ్యాంగ నిర్మాణ సభను, ఏర్పాటు చేయడమే సామ్రాజ్యవాదుల ఉద్దేశం కదా. వేవెల్ జిన్నా సంప్రతింపుల తెరవెనుక జరుగుతున్న తతంగానికి ఇదే అర్థం.

ఈ తతంగం గూర్చి లండన్ టైమ్సు (23 సెప్టెంబరు) పత్రిక ఢిల్లీ విలేఖరివ్రాతలో కావలసినన్ని సూచనలున్నాయి. భారతదేశం విషయంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల విధానమేదో లండన్ టైమ్సులో సరిగా ప్రతిబింబిస్తుంటుంది. ఆ విధానాన్నే నేటి లేబర్ ప్రభుత్వం అనుసరిస్తోంది. భారతదేశ వైఖరిని గూర్చి టైమ్సు విలేఖరిఇలా వ్రాశాడు.

"బ్రిటిషు రాయబారవర్గం సమకూర్చిన సమాధానం, అతివాద వైఖరితో, అర్థంలేని కోర్కెలతో అప్పుడే చెడిపోతున్నది. ఇప్పటి అధికారం, కాంగ్రెసును సంతృప్తిపరచి రాజీ ఎంతఅవసరమో గ్రహించేట్లు చేయగలదు: అలాగే కలకత్తా, బొంబాయిలలో చెలరేగిన తీవ్ర మతావేశాన్ని, దానివల్ల కలిగే నష్టాలను చూచిన ముస్లింలీగుకూడ. బుద్ధితెచ్చుకుంటుంది: అందరి మేలుకోసం రాజీపడాలని నిశ్చయించుకుంటుంది: ఇదీ నేడు భారతదేశానికున్న ఆశ "

"అందరిమేలుకోసం రాజీ"అట

వారు సూచించిన రాజీ అంశాలివి:

1. ముస్లింలీగు తాత్కాలిక ప్రభుత్వంలో చేరాలి. తమకిచ్చిన అయిదుస్థానాలు తీసుకోవాలి. హిందూ ముస్లిం సమాన ప్రాతినిధ్యాన్ని లీగు కోరరాదు. అది సాధ్యంకానిపని. కాంగ్రెసు కోటాలో జాతీయ ముస్లిం ఉండరాదని లీగనడం సహకారంకాదు. కాని కాంగ్రెసుకు ముస్లిమును నియమించే హక్కు ఉన్నప్పటికి, జాతీయ ఐక్యతకోసం వారా హక్కును ఉపయోగించరాదు.

2. నెహ్రూ సెప్టెంబరు 8 వ తేదీ రేడియోప్రసంగంలో గ్రూపుల గూర్చి కాంగ్రెస్ తీసుకున్న దృక్పథాన్ని వివరించాడు. ఆ వివరణ బ్రిటిష్ ప్రణాళిక షరతులకు అనుగుణంగా ఉంది. గ్రూపులనిర్మాణం గూర్చి చర్చించేందుకు, రాజ్యాంగసభ సెక్షన్లలో కూడునేందుకు కాంగ్రెస్ అంగీకరించింది. కాని తర్వాత ప్రకటనలో నెహ్రూ ఇలా అన్నాడు: 'రాష్ట్రాలకు స్వతంత్రముండాలి. ప్రజలెన్నుకున్న ఆ రాష్ట్ర ప్రతినిధుల ఇష్టానికి విరుద్ధంగా ఏరాష్ట్రాన్నిగాని బలవంతంగా గ్రూపుల్లో చేర్చకూడదు.

కాని లీగేమో - ముస్లిం అధిక సంఖ్యాక రాష్ట్రాలు గ్రూపులుగా చేరడం తప్పనిసరిగా జరగాలంటుంది. కాంగ్రెస్ బలవంతపు గ్రూపింగుసూత్రాన్ని అంగీకరించేంతవరకు, రాజ్యాంగసభలో చేరమని లీగుఅంటున్నది:

ఈ అంశంలో కాంగ్రెస్ లీగు కోరికను అంగీకరించి రాజీపడాలని ఈ వ్యాసంలో టైమ్సు అచ్చితంగాచెప్పింది.

3. సంస్థానాధిపతులపై ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వాధికారాలను, రామన్న ఇండియా యూనియన్‌కు అప్పగించమని కాంగ్రెస్ కోరుతున్నది. అదిన్యాయమే. కాని సంస్థానాధిపతులు ప్రజాస్వామిక హక్కులివ్వకుండా, తమ నిరంకుశ ప్రభుత్వాలనలాగే నిలుపుకోవాలని చూస్తున్నారు. వారు ఇండియన్ యూనియన్‌కు తమపై అధికారాన్ని అప్పగించేందుకు అంగీకరించడంలేదు. ఈ అంశంలో కూడ కాంగ్రెస్ సంస్థానాధిపతులతో రాజీపడాలని లండన్ టైమ్సు సూచిస్తున్నది.

మూడువైపులనుంచి బేరాలు

కాంగ్రెస్ ఈ అంశాలలో లీగుతో, నరేంద్రులతో రాజీపడితే తప్ప. రాజ్యాంగ సంస్కరణకున్న ఆటంకాలు తొలగవని టైమ్సు స్పష్టంగా వ్రాసింది. అలా రాజీపడకపోతే రాజ్యాంగనిర్మాణసభ పనిచేయలేదని కూడ అందులో వ్రాసివుంది. ఇది బెదిరింపు అన్న సంగతి మనకు కనిపిస్తూనేవుంది.

ఈవిధానాన్నే కాంగ్రెస్. లీగు నాయకులతో చేస్తున్న సంప్రతింపులలో వైస్రాయి అవలంబిస్తున్నాడని నమ్మడానికి మనకు కావలసినన్ని కారాణాలున్నవి. ఈ సంప్రతింపుల వెనుక మూడు పక్షాలవారు బేరాలాడుతున్నారు. తమ తమ కోర్కెలు తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

కపట నీతితో తయారుచేసిన బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రణాళిక అమలు జరిపేందుకు తగినవిధంగా, రాజీ కుదిర్చంచాలని వైస్రాయి ఈ సంప్రతింపుల్లో ప్రయత్నిస్తున్నాడు.

ముస్లింలీగు, తన కోరికలు అంగీకరించే వరకు తాత్కాలిక ప్రభుత్వంలోకిగాని, రాజ్యాంగ నిర్మాణసభలోనికిగాని ప్రవేశించనని కూచుంది. ప్రధాన లీగు దిన పత్రిక 'డాన్' ఇలావ్రాసింది: "మూడు పక్షాల సంధికావాలి. కాంగ్రెసు, లీగు, బ్రిటన్‌లకు సంధి కుదిరితే రక్తపాతం, వ్యాపించిపోయున్న మతకలహాలు ఆపవచ్చును." అంటే తమ కోర్కెలను, మంచిచెడ్డలు అలోచించకుండా ఉన్నది వున్నట్లు కాంగ్రెస్‌తో అంగీకరింపచేసేందుకు వైస్రాయి బలవంతంగా ఈ రాజీకోసం కాంగ్రెస్‌పై ఒత్తిడి తేవాలని లీగు కోరుతున్నదన్నమాట. బ్రిటిష్ ప్రణాళికను అమలుజరపాలన్నా, అంతర్యుద్ధంఆపాలన్నా ఇదే మార్గమని లీగు అంటున్నది.

ఇలా గట్టిగా అంతర్యుద్ధం వస్తుందని బెదిరిస్తూంటే అఖరుకు తమ ప్రణాళికను అమలు జరపడంకోసమే బ్రిటన్ కాంగ్రెస్‌పై ఒత్తిడితేక తప్పదని ముస్లింలీగు నాయకులు ఆశపడుతున్నారు.

కాంగ్రెసు - లీగు రాజీ కుదరకపోతే. రాజ్యాంగ నిర్మాణసభ సమావేశం కాలేదని, అయినా చాలదూరం కార్యక్రమం నడవలేదని వైస్రాయి బెదిరిస్తున్నాడు. ఈ బెదిరింపును లండన్ టైమ్సు సూచించనే సూచించింది.

ఈ సందర్భంలో సంస్థానాధిపతులఎత్తులపై యెత్తులు చాల ముఖ్యపాత్ర వహిస్తున్నవి. ఒకవేపు భోపాలునవాబు ఢిల్లీ సంప్రతింపుల్లో జోక్యం కల్పించుకుంటున్నాడు. కాంగ్రెసు నాయకులను. లీగు నాయకులను కలుసుకుంటున్నాడు. మరొకవేపుసంస్థానరాయబార కమిటీ సభ్యుడైన సర్ సుల్తాన్ అహ్మద్ ఒక ప్రకటన చేశాడు. రాజ్యాంగ నిర్మాణ సభలోనికి లీగు ప్రవేశించేవరకు సంస్థానాధిపతులు ప్రవేశించరని అయన ఆ ప్రకటనలో తెలిపాడు. తర్వాత ఈ ప్రకటన చేయలేదని నరేంద్రమండలి ఖండించింది. కాని ఆ ఖండనలోనే సుల్తాన్ అహ్మద్ ప్రకటనలోని సారాంశాన్ని అంగీకరించింది.

కాంగ్రెస్ దోలాయమానస్థితి

అధికారంలోఉన్నకాంగ్రెస్‌ను సామ్రాజ్యవాదు లొక సందిగ్ధావస్థలోనికి తెచ్చారు: లీగు నాయకులయొక్క, సంస్థానాధిపతుల యొక్క ప్రజాస్వామిక విరుద్ధవాంఛలను అమోదించండి: లేకపోతే ఒకవేపు అంతఃకలహాలు వస్తాయి. రాజ్యాంగ నిర్మాణసభ వ్యవహారాలు నిలచిపోతాయి. ఈ రెంటిలో ఏదో ఒకటి అంగీకరించమని సామ్రాజ్యవాదులు కాంగ్రెసును దోలాయమానపడేటట్టు చేస్తున్నారు.

తాత్కాలిక ప్రభుత్వంలో తమనాయకులు చేరడం ఒక విజయమనుకున్న కాంగ్రెసువాదులు. ఆ విజయం బూటకమని గ్రహించాలి. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రణాళిక పరిహద్దుల్లో, ఎన్ని రాజ్యాంగ సూత్రాలకు వ్యాఖ్యానాలుచేసినా, స్వతంత్రం సాధించలేమని సంస్థాన ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని చేకూర్చలేమని. గుర్తించాలి. దేశాన్ని ముస్లిం హిందూవర్గాలక్రింద విభజించి, ఛిన్నాభిన్నం చేయడం మాత్రమే బ్రిటిష్ ప్రణాళికలో ఇమిడివున్నది. ఈప్రణాళికద్వారా భారతదేశ ఐక్యతను, ప్రజాస్వామ్య పరిపాలనను ఏర్పరచలేము. ఇసుక నుండి నూనెను తీయగలమా ?

భారతదేశ స్వాతంత్ర్యాన్ని, ఐక్యతను సాధించడానికి ఒకే ఒక రాజమార్గమున్నది. ఈ ప్రణాళికతో సంపూర్ణంగా సంబంధం వదులుకొని, విప్లవపోరాటం సాగించాలి. లీగు వెనకనున్న ముస్లింలను కలుపుకొని వచ్చేందుకు కాంగ్రెసువాదులు ప్రయత్నించాలి. వారిక్రింది నినాదాలతో పోరాటం నడపాలి: నిజమైన ప్రజాపరిషత్తునుఏర్పరచాలి: అవరకే అధికారమంతా ఇవ్వాలి: వయోజన వోటింగు హక్కుతో ప్రజాపరిషత్తును ఎన్నుకోవాలి: ప్రతి భాషాప్రయుక్తజాతికి స్వయం నిర్ణయహక్కు నివ్వాలి. ఈ నినాదాలతో పనిచేస్తే, ముస్లింలను కాంగ్రెసు వాదులు కూడగట్టుకొని రాగలరు. ఇదొక్కటేమార్గం.

—(పీపుల్స్ ఏజ్)

(3వ పేజీ తరువాయి)

ప్రజాసంస్థలు సమావేశమై తీర్మానాలు చేయాలి. ప్రముఖ నాయకులంతా వివిధ పత్రికలకు ప్రకటనలివ్వాలి. నైజాం పొలిటికల్ రెసిడెంటుకు, తాత్కాలిక ప్రభుత్వ నాయకుడు జవహర్‌లాల్‌కు తీర్మానాల కాపీలను పంపాలి. కాంగ్రెస్ సంస్థాన ప్రజా పోరాటాలకు అండగఉండి పోరాడాలని నాయకులపై ఒత్తిడి తేవాలి. మనం మన కర్తవ్యం నెరవేరిస్తే తెలంగానా ప్రజలు తమ స్వాతంత్ర్య పోరాటంలో జయించుతారు. మనం విఫలులమైతే హైద్రాబాదు సంస్థాన ప్రజా పోరాటం పంద రిగా వేయబడి రక్తపాతంలో ముంచెత్తబడుతుంది. స్వాతంత్ర్యంకోరే ప్రతిభారతీయుడు విశాలాంధ్రముకోరే ప్రతి తెలుగుబిడ్డ ఎలుగెత్తి నైజాం నవాబు జులుమునుఖండించాలి. తెలింగానా ప్రజా పోరాటాలకు అండగా నిలబడాలి.

సంస్థాన నిరంకుశత్వం నశించాలి.

ప్రజా విప్లవం వర్ధిల్లాలి.

ఎస్. ఐ. రైల్వే నాయకుల్ని విడుదల చేయాలి

[పీపుల్స్ ఏజ్ సంపాదకీయం]

ఎస్. ఐ. రైల్వే కార్మికుల సమ్మె ముగిసింది. కార్మికుల న్యాయమయిన కోరికలన్నీ శ్రద్ధతో ఆలోచిస్తామని అసపాలీ యిచ్చిన వాగ్దానాన్ని యూనియన్ విశ్వసించింది. దానికి అనుకూలంగా సమ్మెను నిలిపివేసింది. యూనియన్ పిలుపుపై కార్మికులు పనులలోకి వెళ్ళిపోయారు.

పోలీసుల దుర్గయాలు

కాని పోలీసుల దుర్ణయాలు ఇంకా సాగుతూనే వున్నాయి. కార్మికులను నేలరాసివేసేటందుకై అధికార్లకు ప్రకాశంగారు సంపూర్ణాధికారాలు యిచ్చారా అనిపిస్తుంది. సమ్మె నిలిచిపోయినా, యూనియన్ కార్మికులు, నాయకులు అరెస్టుచేయబడుతున్నారు. ఉద్యోగాలలోవున్న కార్మికులమీద, ఈ రోడ్ బ్రాంచి యూనియన్ కార్యదర్శి కె. ఐ. రాజు వంటి యూనియన్ నాయకులమీద బ్రతుకు తెరువు లేనివాళ్ళంటూ 108 సెక్షనుక్రింద జామీనుకేసులుబనాయించారు. కార్మికులమీద అబద్ధపు కేసులుబనాయించి, వారిని బెదరించి లొంగదీయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

సమ్మెకాలంలో ఇంచుమించు 1500 మంది కార్మికులను అరెస్టు చేశారు. ఒక్క గోల్డెన్‌రాక్‌లోనే 273 మందిని అరెస్టు చేశారు కె.ఆనందనంబియార్,ఇస్మాయిల్‌ఖాన్ మొదలయిన యూనియను నాయకులు అరెస్టు చేయబడ్డారు తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ నాయకులు, సుప్రసిద్ధ రైతు-కార్మికనాయకులు బి. శ్రీనివాసరావు, పి. రామమూర్తి గార్లను అరెస్టుచేశారు. ఎస్. ఐ. ఆర్. సమ్మెదారులపట్ల సానుభూతి ప్రదర్శించిన బట్టలమిల్లుల పనివారు, ఇతరపనివారు ఎందరినో అరెస్టుచేశారు.

కేసులు ఉపసంహరించుకోలేదు

ఈ కార్మికులమీద, కార్మికనాయకులమీద గల కేసుల్ని ఇంతవరకు ప్రకాశంగారు ఉపసంహరించుకోలేదు. కామ్రేడ్ పి. రామమూర్తికి, మద్రాసు ఎసెంబ్లీసభ్యుడు కామ్రేడ్ నంబియార్‌వంటి సుప్రసిద్ధ నాయకులకు జామీను ఇవ్వడానికికూడా నిరాకరించారు.

ట్రేడుయూనియను నాయకులను ఇలా జైళ్ళలోపెట్టి వేధించి, రాష్ట్రంలో ట్రేడుయూనియను ఉద్యమం లేకుండా చేసెయ్యాలని అధికార్లు సహజంగా ఆలోచిస్తారు. అందుచేతనే ఎస్. ఐ. ఆర్. సమ్మెతో ప్రత్యక్ష సంబంధంలేని కార్మికులమీద, ట్రేడుయూనియను నాయకులమీద కూడా ఏదో ఒకనేరంమోపి జైళ్ళలో పెడుతున్నారు.

కార్మికుల మీద ఎన్నో దౌర్జన్యాలు చేసిన పోలీసు అధికార్లను స్వేచ్ఛగా విడిచిపెట్టారు. పోలీసు దౌర్జన్యాలపై విచారణ జరపడానికి నిరాకరించి, ప్రకాశంగారు దౌర్జన్యాలు ఇంకా ఎక్కువ చెయ్యడానికి కావలసిన ప్రోత్సాహం ఇచ్చారు. ఈ అవకాశాన్ని వారు పూర్తిగా వుపయోగించుకొన్నారు. కొట్టడం, బీభత్సం కలిగించడమే గాక, దొంగతనాలుకూడా స్వేచ్ఛగానడిపినట్లు రిపోర్టులున్నాయి.

నంబియార్ కుటుంబంపై హింసాకాండ

గోల్డెన్‌రాక్‌లో పోలీసులు, యూనియన్ కార్యదర్శి నంబియార్ తల్లిని తీవ్రంగా కొట్టారు. అమె చేయి ఎముక విరిగింది. నంబియార్ ఇంట్లో దూరి ఆయనబట్టలు భార్యబట్టలు, తల్లిబట్టలు, అఖరుకు చంటిబిడ్డబట్టలుకూడా ఎత్తుకుపోయారు. కామ్రేడ్ ఇస్మాయిల్‌ఖానును అరెస్టు చేసినందుకై ఆందోళన పడుతూన్న ప్రజలను బెదిరించేటందుకు, ఆయనను స్టేషనునుంచి ఆఫీసుకు త్రిప్పి తీసుకువచ్చి, బెండాకొ[illegible] బాదారు.

ప్రెస్. యూనియను ఆఫీసుల్ని ఛిన్నాభిన్నంచేసి, చేతికి అందినవానినల్లా కొట్టారు. యూనియను కాగును, మైక్‌ను, సైకిళ్ళను నాశనంచేశారు.

రైల్వేలైనుమీది చిన్నస్టేషన్లవద్ద కార్మిక పేటలలో ప్రవేశించి. కూలీలను పనులు చేయించడానికై కొట్టి, హింసించారు. పోలీసు దౌర్జన్యాలనుంచి తప్పించుకుందుకై వందలకొద్దీ గాంగ్ కూలీలు తమపల్లెలు విడిచి పోవలసి వచ్చింది.

ఎస్. ఐ. ఆర్. సమ్మెకు సానుభూతి చూపుతూ విక్రమసింగపురంలోని బట్టల మిల్లు కార్మికులు ఒకరోజు సమ్మెచేశారు. దానిపై పోలీసులు డజన్లకొద్దిమందిని అరెస్టుచేసి యూనియను ఆఫీసును ధ్వంసంచేశారు. కార్మికులను చంపినందుకు డి. ఎస్. పి హారిసన్‌ను శిక్షించడానికిబదులు, ప్రధాని ప్రకాశంగారు ఆశీర్వదించడంవలన భారతీయ కార్మికుల్ని అతను కొట్టి అవమానపరచగలిగాడు.

అమల్నేరు కాల్పుల సమర్థన

ఇదేవిధంగా అమల్నేరు (బొంబాయి రాష్ట్రం)లో కూడా 9 మంది కార్మికులను చంపిన తెల్ల పోలీసు సూపరింటెండెంటును కాంగ్రెసు మంత్రివర్గం సమర్థించింది. పైగా ఇద్దరు స్త్రీలతోసహా చాలమంది యూనియను నాయకులమీద సూపరింటెండెంటును చంపడానికి కుట్ర పన్నేరంటూ కేసు బనాయించడానికి కాంగ్రెసు మంత్రులు అంగీకరించారు.

ఇంతకంటె ప్రజాతంత్రానికి, స్వరాజ్యానికి, స్వాతంత్ర్యానికీ అవమానం మరొకటుందా ? కాంగ్రెసు మంత్రులను అధికారంలోకి పంపిన భారత ప్రజలమీదనే దౌర్జన్యాలు సాగిస్తూన్న వుద్యోగులను వీరు సమర్థించుతున్నారు. ఇంతకంటె అమర్యాద, ద్రోహము మరొకటుంటుందా ? ఈ ప్రశ్నలకు కాంగ్రెసు మంత్రివర్గాలు, కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లేగాక, ప్రతికాంగ్రెసువాది ప్రజలముందు సమాధానం ఇవ్వవలసి వుంటుంది. మంత్రివర్గాలు ఎటుదారితీస్తున్నాయి ?— వారు బలపరుస్తున్నది ఎవరిని ? వారు పోరాడుతూన్నది ఎవరికోసం ? ఇంతవరకువారు అధికార్ల రిపోర్టులపై ఆధారపడి, వారినిసమర్థిస్తున్నారు. ఇదివరకటి నిరంకుశ ప్రభుత్వాలుకూడా సమర్థించడానికిభయపడిన ఘోరకార్యాలను కాంగ్రెస్ మంత్రులు సమర్థిస్తున్నారు. నానాటికీ విజృంభిస్తూన్న కార్మికోద్యమాలను నాశనం చేయడంకొరకు సాగిస్తూన్న నీచ కార్యాలను సమర్థించేటందుకై అధికారులు కాంగ్రెసు మంత్రులను పూర్తిగా వుపయోగించుకున్నారు.

కాంగ్రెసువాదులకు విజ్ఞప్తి

ఇటువంటి జబర్దస్తీలు జరుగుతూంటే నోరు మూసుకు కూర్చోవడం వట్టి పిరికిదనం. ప్రజా వుద్యమాన్ని అణచివేయడానికై కాంగ్రెసుయొక్క పేరు ప్రతిష్టలను ఉపయోగిస్తూంటే, అది తప్పు అనిచెప్పక పోవడం పిరికితనం. కాలంమించక పూర్వమే కాంగ్రెసుయొక్క గౌరవాన్ని కాపాడదానికై ఇటువంటి చర్యలను ఖండించవలసిందని కాంగ్రెసువాదు లందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. మంత్రివర్గం ప్రస్తుతం అవలంబిస్తూన్న నీతిని ఏకకంఠంతో ఖండించి, ఎస్. ఐ. ఆర్, అమల్నేర్ కార్మికుల మీద నడువుతూన్న కేసులు ఉపసంహరించుకోవాలని అడగండి. అధికారుల దౌర్జన్యాలపై నిష్పాక్షిక విచారణ జరగాలని కోరండి. ప్రజామంత్రులుండగా అమాయక ప్రజలను కాల్చివేయ సాహసించిన ఆఫీసర్లను శిక్షించవలసిందనే కోరికను బలపరచమని వారికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ఎస్. ఐ. ఆర్, అమల్నేరు కార్మికులకు తోడ్పడి, జైళ్ళలోనున్నవారందరి విడుదలకై ఆందోళన చేయవలసిందని అన్ని ట్రేడ్ యూనియనులకు, కిసాన్ సభలకు, విజ్ఞప్తి చేస్తూన్నాము. కార్మికులపై తుపాకులు కాల్చిన ఆఫీసర్లను శిక్షించాలని ఆందోళనచెయ్యాలి. కాంగ్రెసు మంత్రులకు ఎడతెరపిలేకుండా తీర్మానాలను, రాయబారాలను పంపవలసిందని కోరుతున్నాము. పోలీసు దౌర్జన్యాలకు గురియైన వారి సహాయార్థమై వీలయినంత ధనంపోగుచేయమనీ, ఆవిధంగా వారియెడ తమకుగలసానుభూతిని ప్రదర్శించవలసిందని కోరుతున్నాము. ట్రేడ్ యూనియనులు, కార్మికులు తమ తమ ప్రాంతాలలోని ప్రజలలో బాగా ప్రచారం చేయాలి. ప్రజలు ఎప్పటికైనా ఎదుపదెబ్బ తీయగలుగుతారనీ, అమాయక ప్రజల రక్తాన్ని ప్రవహింపచేసిన దుర్మార్గులను శిక్షింపచేయగలశక్తి వారికి వున్నదనీ అధికారులచేత గుర్తింపచేయాలి.

నైజాం నవాబు నిరంకుశ పరిపాలన అంతమొందాలి

తెలంగాన ప్రజలకు అండగా నిలవాలి

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ ఈదిగువ విజ్ఞప్తి చేస్తుంది :

తొంభైలక్షల తెలుగు సోదరులు నైజాం నవాబుయొక్క నిర్బంధ, నిరంకుశ పరిపాలన క్రింద క్రుగ్గిపోతున్నారు. వాక్, సభాస్వా[illegible]ంత్ర్యాలు మచ్చుకు[illegible] [illegible] తరబడి నలిగిపోతున్న నైజాం ప్రజానీకం చైతన్యంతో తమహక్కులకై పోరాడ ప్రారంభించారు. దుర్భరమైన జాగీర్దార్, దేశముఖుల దోపిడిని. పోలీసుజులుమును వీరోచితంగా ప్రతిఘటిస్తున్నారు. పునాదులు కదిలిపోతున్న నైజాం ప్రభుత్వం ప్రజా పోరాటాలను రక్తంలో ముంచెత్తయినాసరే అణచివేయ సిద్ధమయింది. కాశ్మీరు సంస్థాన ప్రజాపోరాటాన్ని చూచి గుండె లవిసిపోతున్న నైజాం నవాబు ఆలోజు కారోజు ఫాసిస్టు పద్ధతు లమలు పరుస్తున్నాడు.

అకునూరు, మాచిరెడ్డిపల్లి, కడివెండి దురంతాలు ప్రతిమానవుడిని కలవర పరుస్తాయి. లాఠీఛార్జీలు, తుపాకికాల్పులు, కళ్ళల్లో, ఆసనాల్లో కారంకొట్టుట, ఇండ్లపై బడి దోచుకొని స్త్రీలను మానభంగం చేయుట నవాబుగారి పోలీసులకుపరిపాటయిపోయింది. ఈ దురంతాలపై దేశంమొత్తంమీద వచ్చిన ఆందోళనకు భయబడి, నైజాం ప్రభుత్వం ఒక విచారణ కమిటీవేసింది. ఆ విచారణ కమిటీ ఒకమూల విచారణ జరుపుతుండగనే మరికొన్ని దారుణ హింసాకాండలు అమలు జరుపుతోంది.

కరీంనగరు విద్యార్థులు విద్యార్థిసంఘ యాజమాన్యాన జరిగిన శిక్షణ తరగతులకు హాజరయ్యారనేది మహాపాపంగా తోచింది నైజాంగారి నిరంకుశోద్యోగులకు ఇద్దరు విద్యార్థులను స్కూలునుండి బయటకు పంపివేశారు. స్వతంత్ర చైతన్యంతో సంఘటితమవుతున్న సంస్థాన విద్యార్థిలోకమంతా నిర్బంధ విధానాన్ని ఖండించింది, సానుభూతిగ సమ్మెలు నడిపారు. మీటింగుకు అనుమతి నిరాకరించిన ప్రభుత్వాజ్ఞను ధిక్కరించి సూర్యాపేట విద్యార్థులు సెప్టెం[illegible]బరు 21 న బ్రహ్మాండమైన ప్రదర్శనం [illegible]పారు. ఇందుకు ప్రతీకార చర్యగా మరొక 13 గురు విద్యార్థులను, బయటకు వెళ్ళగొట్టారు. వారికి సానుభూతి తెల్పుతూ మొత్తం 800 మంది హిందూ-ముస్లిం విద్యార్థులు బయటకువచ్చి ప్రదర్శనంచేశారు. పోలీసు తుపాకులను, లాఠీఛార్జీని ఎదుర్కొని జయించారు. కార్మికులు, మధ్యతరగతి ప్రజలువేలమంది, విద్యార్థులను బలపరుస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రభుత్వ పోలీసులు తమవోటమిని సహించలేక, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులమీద దాడి ప్రారంభించారు, విపరీతంగా అరెస్టులు ప్రారంభించారు. ఈ నిర్బంధచర్యలవార్త హైద్రాబాదు చేరేసరికి ఉస్మానియా యూనివర్సిటీవిద్యార్థులంతా 30 వ తేదీని కాలేజీ హైస్కూళ్ళనుండి బయటికి వచ్చేశారు. ఎనిమిదివేలమంది విద్యార్థులు ప్రదర్శనాల్లో పాల్గొన్నారు. హిందూ - ముస్లిం ఐక్యతతో జరిగే ఈప్రదర్శనం జోలికి వెళ్ళడానికి గుండెలులేని నైజాం పోలీసులు ఎక్కడా పత్తాలేరు

కరీంనగర్, నల్లగొండ, హైద్రాబాదు విద్యార్థుల బ్రహ్మాండ ఐక్య ప్రదర్శనాలు పోలీసులతో ప్రత్యక్ష ప్రతిఘటన, ప్రజా సామాన్యమంతా ప్రదర్శనాల్లో పాల్గొని ప్రభుత్వాన్ని ప్రతిఘటించడం, నైజాంపోలీసు ప్రభుత్వానికి సవాలుగ తోచింది. ఈమహోద్యమానికంతా వెనుకనున్న ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలను దెబ్బకొట్టాలని నిర్ణయించుకొంది. ఒకేతూరి సంస్థానమంతటా 150 ప్రదేశాల్లో ఆఫీసులపై దాడిచేసి, దొరికిన రికార్డులన్నీ వశపర్చుకున్నారు.

ఇప్పటికేసంస్థానమంతటానిర్బంధవిధానం అమల్లోవుంది. లాఠీచార్జీలు తుపాకి కాల్పులు నిత్యసంఘటనలౌతున్నాయి. అనేకమంది ప్రజా సేవకుల నరెస్టుచేశారు. మరికొంతమంది పైవారంట్లున్నాయి. నైజాం సంస్థాన ప్రజా వుద్యమాన్ని ప్రతిబింబింపచేసే "ప్రజాశక్తి" పత్రికను నిషేధించాడు. రైతు-కూలీ ప్రజా సామాన్యంపై దేశముఖ్, జాగీర్దార్ల రౌడీలను, నైజాంప్రభుత్వం ప్రత్యేకంగా తెచ్చి అచ్చుపోసి వదలినట్లుగా పెట్టిన అరబ్బు గుండాలను, యథేచ్ఛగా తోలుతున్నారు.

బ్రిటిషుసామ్రాజ్యవాదుల పునాది రాయిగ పనిచేస్తూ, మన బానిసత్వాన్ని చిరస్థాయి చేయజూచే నైజాం నవాబును తొలగించడం స్వాతంత్ర్యం కోరే ప్రతి వ్యక్తియొక్క ప్రథమ కర్తవ్యం. సోదర ఆంధ్రప్రజలలో పెద్ద భాగమైన 90 లక్షలమందిని వేరుచేసి దుర్భర ఆర్థిక, రాజకీయ, సాంఘిక, వైజ్ఞానిక దాస్యానికి గురిచేస్తున్న నైజాం నవాబు దుష్పరిపాలనను అంతమొందించుట ప్రతి ఆంధ్రుని కర్తవ్యం. తెలంగాణా ప్రజలు అపమానధైర్యసాహసాలతో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా చేసేపోరాటానికిప్రతితెలుగు పౌరుడూ అండగా నిలవాలి. గ్రామగ్రామాన ప్రతి పట్టణాన బహిరంగ సభలుపెట్టి నిజాం నిరంకుశత్వాన్ని ఖండించాలి. ప్రజాపోరాటాలకు సానుభూతి, సహకారాలను పంపాలి,

(మిగతా 2వ పేజీలో)

జమీందారీవిధానం వెంటనే రద్దుకావాలి

కాంగ్రెసుమంత్రుల కాలయాపన రైతులకు హానికరం

చట్టం రాసేటందు జమీందార్లు చేస్తున్న అన్యాక్రాంతాలను పూర్తిగా నిషేధించాలి

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ హెచ్చరిక

జమీందారీ పద్ధతిని రద్దుచేయు విషయంలో మద్రాసు మంత్రివర్గం తటపటాయించటం ఎందుకో అర్థం కావటం లేదు. ప్రకాశంగారి మంత్రివర్గంలో ప్రకాశంగారు జమీందారీపద్ధతిని ఇప్పుడు రద్దుచేసే విషయం ఆలోచించడం లేదన్నారు. ఆర్వాతి చీఫ్ పబ్లిసిటీ ఆఫీసరు ప్రకటనిచ్చింది. ప్రకాశం బిల్లును ప్రవేశపెట్టుతూ, తోడుగా జమీందారీ పద్ధతిని రద్దుచేయుటకై కూడా ఒకబిల్లు ప్రవేశపెట్టబడు నని చిత్రమైన వాదన అందులో వుంది. చివరకు రివెన్యూ మంత్రిగారు రద్దుచేయుటకై నవంబరులో ఒకబిల్లును తేనున్నామని తెలియజేశారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుటకై ఇంతకాలయాపన గాని, ఇబ్బంది గాని పడనవసరమే లేదు.

మంత్రివర్గం యీ విధంగా ఆలస్యం చేస్తుంటే రైతులభూమి మాత్రం పరుల పాలవుతూంది. "ఈ రోజున కాకపోతే రేపైనా పోవలసినవారమే గదా. శాస్త్ర దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకుందామనే" వుద్దేశ్యముతో జమీందార్లు రైతులు పై దాడి ప్రారంభించారు. కౌలుదార్లను వెళ్ళగొట్టుతున్నారు. భూములు లాక్కుంటున్నారు. అడవులను నరుక్కుపోతున్నారు. బంజరు భూములను సాగుబడియోగ్యభూములను అమ్ముకుంటున్నారు. భార్యా బిడ్డల పేరిట బినామీ పట్టాలు పుట్టిస్తున్నారు. యీ విధంగా మంత్రివర్గం చేసే ఆలస్యమంతా రైతుల నష్టానికీ, జమీందార్ల లాభానికీ వుపయోగపడుతుంది.

జమీందారీ అన్యాక్రాంతాలు

చల్లపల్లి ఎస్టేటులో గాజుల్లంకలో రైతులు సాగుచేసే భూములను, వారి పట్టాభూములలో నదీపాలమై తిరిగి కొత్తగా తేలిన లంకభూములను, జమీందారు దౌర్జన్యబలంతో ఆక్రమించ జూస్తున్నాడు. కలవలపల్లిలో జమీందారు రైతులను భూములనుండి వెళ్ళగొట్ట సర్వప్రయత్నాలు జేస్తూ దొంగతనంగా పంటలను కోయించుకు పోతున్నాడు. కానూరు లంకను కౌలుకు తీసుకున్న కౌలుదార్లను వెళ్ళగొట్టించజూస్తున్నాడు. ఏలూరు తాలూకా పోతునూరులో భూములనుండి రైతులను వెళ్ళగొట్టి వీటిని నైజాంలోని ధనికరైతులకు మొఖాసాదారు అమ్మజూస్తున్నాడు. ఉయ్యూరు జమీందారు హేమలతయను నామెకు 415 ఎకరాల ఎస్టేటు భూమిని, అడవిని, వ్రాసియివ్వగా ఆమె అడవిని నరికిస్తున్నది. చల్లపల్లిజమీందారు అనేక గ్రామాలలోని బంజరుభూములను సాగుదాయక భూములను అమ్ముతున్నాడు. అనేక ప్రాంతాలలో నజరానాల పేరుతో ఎ॥ 1కి రు 400 ల నుండి రు 800 ల వరకూ ఖరీదుకు అమ్ముతూ పట్టాలిస్తున్నాడు. ఇందువల్ల రైతుల్లో రైతులకు తగాదాలు కల్పించటం, తమ కను కూలికి మాత్రమే భూములమ్మటం గూడా జేస్తున్నాడు. తేలప్రోలులో జమీందారు గోభూమిని తన ఎస్టేటు మేనేజరు, బంధువు పేర బినామీ పట్టాపై అన్యాక్రాంతం జేయచూస్తున్నాడు. ఇట్టి వుదాహరణలను అసంఖ్యాకంగా చూపవచ్చును.

అధికార్లు ఎవరికి సాయం చేస్తున్నారు?

జమీందారీ పద్ధతిని రద్దుచేస్తాననే మంత్రివర్గం, ఈజమీందారీ అక్రమాలను అరికట్టుటకై ఏమీ చర్యలు గైకొనుట లేదు సరిగదా, తమహక్కులను కాపాడుకొనవలచే రైతులపై నిర్బంధాలు ప్రయోగిస్తున్నది. కానూరులంక కౌలుదార్లపై 144 సెక్షను యివ్వబడింది. ఎరుకోపాడు రైతులపై ఇంజక్షను ఆర్డరు యివ్వబడింది. పోతునూరు రైతులపై కేసులు, అరెస్టులు జరిగినవి. మెట్లపల్లి అడవిజోలికిపోతే అరెస్టు చేస్తానని రైతులను బెదరిస్తున్నారు పోలీసు వుద్యోగులు. కోర్టులుకూడ అక్రమాలుచేసే జమీందార్లకే సహాయపడుతున్నాయి. 107, 144 సెక్షన్లు, ఇంజక్షను, ఆర్డర్లు అక్రమాలను నిరోధిస్తున్న రైతులపై ప్రయోగింపబడుతున్నాయి. ధర్మదేవత యీ విధంగా నాలుగుపాదాలతో నడుస్తున్నది!

అన్నిటికన్న ఘోరం జమీందారీ పద్ధతిని రద్దుచేస్తామని మంత్రివర్గం ఒక మూల చెపుతూండగానే, [illegible] ఈ జమీందార్ల దాడి. దానికి ప్రభుత్వోద్యోగుల సహాయం. ఎంత వైపరీత్యం!

కవులుదార్ల రక్షణచట్టమునూ, అటవీసంరక్షణచట్టమునూ, ఈమధ్యనే శాసనసభ ప్యాసుచేసింది. కాని వాటివల్ల ప్రయోజనమేమీ కల్గటంలేదు. పైసంవర్సాలలో ఏ ఒక్కదానికి ఇది వర్తించదు. కవులుదార్లు అని రికార్డుఅయి, వారు ఆచట్టం ప్యాసగునాటికి భూమిని కౌలుకు తీసుకున్నట్లు రుజువు అయితే, కౌలుదారుకు కొంత రక్షణ కలుగుతుంది. కాని జమీందారు అంత బుద్ధితక్కువ పని చేయడు. తరతరాలుగా రైతులే కౌలుకు చేస్తున్న భూములనుకూడా తన స్వంతకమతాల క్రిందనే లెక్కలలో చూపిస్తాడు. కౌలుదార్లను, పాలేర్లు (జీతగాళ్ళు) గా వ్రాసి వుంచుతాడు. పైగా, ఈనాడు బలవంతంగా వెళ్ళినా, లోగడనుండీ భూమినితానే సేద్యంచేస్తున్నట్లు దొంగరుజువులు చూపిస్తాడు. ఈనాడు కలవలపల్లి వగైరా గ్రామాలలో జరిగేదిఇదే. కౌలుదారు ఎన్ని కోర్టులని తిరగగలడు? ఎంతకాలమని తిరగగలడు? ఎంత సొమ్మని ఖర్చు పెట్టగలడు? అంచేత యీ చట్టాలు జారీకాబడ్డా, కౌలుదార్లకేలాటి రక్షణా వుండడంలేదు. జమీందారీ అక్రమాలు సాగిపోతునేవున్నవి.

జమీందార్లకు హక్కుఏమీలేదు

వుయ్యూరు జమీందారు ఎవరికో భూములు వ్రాసియిస్తానికి, చల్లపల్లి జమీందారు భూములను అమ్మటకు గాని, పోతునూరు మొఖాసాదారు రైతులను వెళ్ళగొట్టుటకుగాని హక్కు ఎక్కడిది? వీరు భూమిపై ప్రొప్రయిటర్లు కాదు. ప్రకాశంగారు, రాజగోపాలాచార్యులుగారు యీ విషయాన్ని లోగడ అసెంబ్లీలో చాల స్పష్టంగా తెలియజేసియేవున్నారు. మనువుకాలం నుండి ఇంతవరకూ రైతే భూమికి హక్కుదారుడుగాయున్నాడు. జమీందారుకు ఎన్నడూ భూమిపై హక్కు లేదు. ఇటువంటప్పుడు తమకు హక్కులేని భూమిని అమ్మటకుగాని, దానం చేయుటకు గాని, జమీందార్లెవరు? నాజమీ, నాభూమీ, నా రైతులు అనుకోవడం నిజంగా సాహసం. దుర్నయం తప్ప మరేమీకాదు. కాబట్టి భూముల

(మిగతా 8 వ పేజీలో)

ప్రాజెక్టు మహాసభ

కోసూరి పున్నయ్య

★

రైతుసోదరులారా! రారండి - ప్రాజెక్టు సభకింక కదలండీ!
రాయలసీమ - రత్నాలసీమగా
చేయగా పనులు మన - చేతులోనున్నాయి ॥రై॥

క్షుద్బాధ దీర్చగా - లక్షలాదెకరాలు
బంజర్లు, బీళ్ళన్ని - పండించు సమయమిదె ॥రై॥

వెలుగురేడూరులోన - కొల్లమాకులయొద్ద
సంగమేశ్వరముకడ - చీకటీపాయకడ
ఆనకట్టలు కట్ట - ఆపదల్ తొలగుగా
కర్నూలు కటుమీద కరువేది? - కలిగినోళ్ళము మనముకాబోమా? ॥రై॥

తుంగభద్రానదీ - దొర్లి పోకుండగ
హొందరలో ఆనక - ట్టనుకట్టి: ఫలియింప
బంగారుతల్లినే - బంజర్ల కేపంప
బళ్ళారిప్రజల బరువేదీరు - పాడిపంటల కరువేదీరు ॥రై॥

వట్టిపోవు పొలాల - కష్టజీవము పోయు
పెన్నారు నదికిని, హగిరి, పాపాఘ్నులకు
ప్రాజెక్టులు కట్టమన - ప్రారబ్ధ మేగగా
అందుకు నడుముగట్టి లేవాలి - అనంతపురజిల్ల కరువాపాలు ॥రై॥

మదనపల్లి బాహు - దాటేసిన్ నీక్షము
కడుపునింపెడు కాళ - హస్తిలోన "డాము"
హొందరిలో కట్టంగ - నొత్తిడిని చేద్దాము
స్వర్గముఖీ ప్రవహించు యానీరు - స్వర్ణభూమిగమార్చు చిత్తూరున్ ॥రై॥

బాదినీ గద్దకడ - బలమైన నొకకట్ట
గండికోటాలోన - దిట్టమగు నొకకట్ట
కట్టక పొలాలన్ని - కనుల పండువుగాగ
పంటవిరివిగపండి - మన్ను బంగారమగు
అడవి విడపావచ్చె వెరువూలు - కడపజిల్లా కెండమావూలు ॥రై॥

నదుల జలములనేటి - నగదాల్చి మనభూమి
పచ్చనీ పైరులతో - పసిమి గక్కానవుడె
ఆర్థికంబుగ మనము - అగచాట్ల పడబోము
అనాడె కరువు కా - టకములన్ పోనాడు
పసిబిడ్డ బాలాది కదలండి - ఐక్యకంఠముతోడ లేలెండి ॥రై॥

బీదవాళ్ల బాధ్యతలు

'నాటు హిట్లరు'

ప్రజమైన రాజకీయాలతో చరిత్ర నిర్మిత మవుతూఉన్న ఈరోజుల్లో, రామాయణంలో పిడకలవేటలా దరిద్రప్రజలు సమ్మెలు సాగించటం దుర్భరమైనవిషయం.

ఒకవంక లార్డువేవెల్ – రాజకీయాలంటే నిజంగా ఆతెల్లవాడికి తెలియాలిగాని మనకి పట్టువిడునా?— కాంగ్రెసుమీద లీగునూ, లీగుమీద కాంగ్రెసునూ ఎక్కించి, ఒకచేత్తో నెహ్రూ వగైరాలనూ, మరోచేత్తో జిన్నా వగైరాలనూ ఎగదోస్తూ, చూడముచ్చటగా రాజకీయాలు నడుపుతున్నాడు. మరోవంక రష్యా మీదికి యుద్ధం ముంచుకొస్తున్నది. రష్యాతో యుద్ధం చెయ్యటం వినాశన హేతువని హెచ్చరించే వాళ్ళందరికి ట్రూమన్ నోటీసిచ్చేస్తున్నాడు. వాలెస్ విరమించుకోవటంచేత అమెరికను ప్రజలకు రష్యాతో యుద్ధం అతిక్షేమకరం కాబోతున్నది. ఇంగ్లండులోకూడా కొద్దిమందిని ఎరెస్టు చేసేస్తే బ్రిటనుక్కూడా రష్యాతో యుద్ధం అతిక్షేమకరం అయిపోయింది.

దేశీయ రాజకీయాలూ అంతర్జాతీయ రాజకీయాలు మాంచి రక్తికక్తే ఈ సమయంలో రామాయణంలో పిడకల వేటలా ఈ దిక్కుమాలిన సమ్మెలేమిటి?

చిక్కేమిటంటే ఈకూలివాళ్ళని నిజంగా హద్దులో వుంచాలంటే అహిట్లరు ముస్సోలినీల్లాంటి వాళ్ళే కావాలి - ఏమాటకామాటే; ఇటువంటి మాటలు వీళ్ళనాయకులతో మాట్లాడి లాభంలేదు.

జరిగిన యుద్ధంలో ఇంతఘనమైనవ్యక్తులు ఓడిపోవటం అవివేకంగా పోనీయమనే చెప్పాలి. వాళ్ళదగ్గిర్నుంచి మనం నేర్చుకోవాల్సిందిచాలావుంది.

మనదేశంలోకూడా కొద్దిమంది తత్తుల్యులు లేకపోలేదుగాని, వారి శక్తిచాలదు. చాలినట్టయితే ఈకూలివాళ్లిట్లాహద్దుమీరిపోదురా?

ఈదరిద్ర ప్రజలకు తగిన జ్ఞానం ఉంటే ఇట్లాప్రవర్తించరు:

వీళ్ళకి ఆర్థికాలు తెలియవు. తాము బీదవాళ్ళు పనిచేస్తేగాని భుక్తిగడవదు పని చెయ్యాలి. సమ్మెలుచేసి పనిమానేస్తే ఎవరికి నష్టం? నువ్వు పనిచెయ్యి. నాయనా! ఫలితంకోసంచూడకు: అని శ్రీకృష్ణుడు బీదవాళ్ళకేనాడోచెప్పాడు.

వీళ్ళకి రాజకీయాలూ తెలియవు. మాటిమాటికీ రష్యాకేసిచూస్తారు. రష్యాలో అందరికీతిండి ఉందట: అందరికీ పనిఉందిట, విశ్రాంతివుందిట, చదువుందిట, వాళ్ళటోలె వుందిట. అందుచేత ఇక్కడకూడా అవన్నీ కావాలట. ఇన్నిఉండీ రష్యాగతేమయింది. ఇవన్నీ ఉండబట్టేగా హిట్లరు ఇంగ్లండుమీదకుపోకుండా రష్యామీదికిపోయి అన్ని లక్షలమందినీ చంపాడూ? (హిట్లరు రష్యామీదికిపోగానే వాడితో సంధిచేసుకోనందుకు బ్రిటిషు రాజ్యాంగ వేత్తలూ, అమెరికా రాజ్యాంగ వేత్తలూ ఎంత ఏడుస్తున్నారో!) రేపు మళ్ళీ రష్యాగతివేమౌతుందోచూడండి.

రెండు చిటికెల యాటంబాంబులురాలిస్తే రష్యాలో అందరికీ తిండి ఉండటమేమిటో తెలుస్తుంది! పెరుగుట విరుగుట కొరకేనని ఊరికేనన్నారా? పడినవాడెప్పుడూ చెడినవాడు కాడు. గడిచిన యుద్ధంలో మన బానిసత్వం వల్లనేకదా మనం బతికిపోయినాం?........ రేపు రష్యామీద మనం యుద్ధం ప్రకటిస్తే ఈ దరిద్రగొట్టులు యుద్ధప్రయత్నంలో ఎవరికోసం పాల్గొంటారు? పనిచెయ్యకపోతే భుక్తిగడవదే? డబ్బుకోసం లక్షాధికార్లు కూడా గడ్డితింటారుగదా, ఈ పనివాళ్ళు "రష్యామీది యుద్ధాన్ని మేం సమర్థించం, పస్తుపడుకుంటాం!" అంటారా? ఎవడు నమ్ముతాడు? (కాని ఈ దరిద్రులు తమ నాయకుల మాయమాటలకు లోబడి హెచ్చు జీతాలకోసం నెలల తరబడి సమ్మెలు చేస్తుంటే వీళ్ళకిపొట్టనుగురించిన చింతకూడా వెనకపడిందా అని భయం వేస్తున్నది. ఇక ముందు వీళ్ళ పొట్టలమీద రాజకీయవాదులు ఆధారపడటం అంత క్షేమం కాదేమో! ఎవడు చూశాడు?)

అన్నిటికన్నా ముఖ్యంగా ఈ కూలివాళ్ళకి సాంఘికధర్మం తెలియదు. భగవంతుడు వీళ్ళని సాంఘికసేవ చెయ్యమని పుట్టించాడు. కాని వీళ్ళకా జ్ఞానం ఉంటేనా? పాకీవాళ్ళంతాకలిసి సమ్మె చేస్తారా? కలరా పుట్టుకొచ్చి జనం చస్తే? అసలే అనివార్య కారణాలవల్ల తిండి కరువుతోను, యుద్ధాలతోనూ జనం చస్తున్నారుగదా, దీనికితోడు పాకీవాళ్ళ సమ్మెలా?

అమాటఅంటేఅంటారుకిందె, "కలరాప్లేగులొస్తాయనే జ్ఞానం పాకీవాళ్ళకే ఉండాలా? పాకీవాళ్ళ జీతాలు నిర్ణయించేవాళ్ళకుండనవసరం లేదా?" అంటారు. భాగ్యవంతులెక్కడున్నా సమ్మెచెయ్యటం చూశారా? ఫాక్టరీలు నడిపేవాళ్ళు సమ్మెచేస్తే ఏంకాను? రష్యా గెలవటం యిష్టంలేకపోయినా మన పెట్టుబడిదార్లు యుద్ధప్రయత్నం సాగించారే, ఈ పనివాళ్ళు తమ కిష్టమైనప్పుడు సమ్మెచేసి ఇష్టంలేనప్పుడు మానేస్తారా?

ఇది యదార్థంగా ప్రజల యుగం పెద్ద

(మిగతా 8 వ పేజీలో)

గాఢనిద్ర నుండి లేవాలోయ్

వట్టికొండ రామకోటయ్య

గాఢ నిద్రానుండి లేవాలోయ్
కనుదెరచి ఎదిరించ రావాలోయ్॥

సాటి దేశాలందు - తోటి సోదరులంత
స్వాతంత్ర్య మార్గాన - సాగిపోతున్నారు॥
సంఘటితశక్తి జూపించాలోయ్
స్వాతంత్ర్య సిద్ధికై పోరాలోయ్॥

తెల్లదొరలీనాడు - తెలివి తేటలజూపి
ప్రముఖులౌ నాయకుల - పడద్రోసి వుచ్చులో॥
విభజించి పాలించు చున్నారోయ్
వీర యువకులు మేలుకోవాలోయ్॥

ప్రజల కష్టాల్ దీర్చ - పాలించుతామంటు
కంకణాల్ గట్టిరి - గద్దె లెక్కిరి నేడు॥
అన్న మడిగిన తన్న మన్నారోయ్
అలనాటి మాటలే మరచారోయ్॥

మదరాసు, బొంబాయి - మధుర, గోల్డెన్‌రాకు
కార్మికుల రక్తాన్ని - కండ్ల జూచారండి॥
రామరాజ్యంబిదే నంటారోయ్
శ్రామికులపై గత్తి గట్టారోయ్॥

నైజాము పాలనము - నాజీల మించింది
పౌరసత్వాలకై - పోరాడు ప్రజలపై॥
మర తుపాకులు గాలుపించారోయ్
మన నాయకులు జూచుచున్నారోయ్॥

పెట్టుబడిదారుల - బుట్టలో బడిపోయి
పూజ్యులౌ నాయకులు - పోయారు పెడదారి॥
ఇట్టితరి నీవె కాపాడాలోయ్
గుట్టు బట్టాబయలు జేయాలోయ్

ప్రపంచ విద్యార్థి సభలో భారతదేశ ప్రతినిధులు

ఆగస్టు 18 నుంచి 31 వరకు ప్రేగ్ పట్టణములో ప్రపంచ విద్యార్థి మహాసభ జరిగింది. 30 దేశాలనుండి 300 మంది ప్రతినిధులు వెళ్ళారు.

మహాసభకు ముందుగా జకోస్లోవేకియా ప్రధాని గొట్వాల్డ్ అధ్వర్యాన ప్రతినిధులందరికి బ్రహ్మాండమైన స్వాగతము జకోస్లోవేకియా ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ప్రధాని గొట్వాల్డ్ ప్రతినిధులడిగిన 50 ప్రశ్నలకు 3 గంటలు జవాబులుచెప్పి, ప్రతినిధులనందరిని చాల ఆనందింపజేశాడు. మహాసభను ఏర్పాటు చేసిన అంతర్జాతీయకమిటీ తరపున సాదర్ యొక్క (అ॥ భా॥ వి॥ ఫెడరేషన్ ప్రతినిధి) స్వాగతోపన్యాసంతో మహాసభ ప్రారంభమైంది. తన కృషిద్వారా సాదర్ భారతీయ విద్యార్థి వుద్యమానికెంతో గౌరవాన్ని తెచ్చాడు. తరువాత రిపబ్లిక్ స్పెయిన్ నుండి వచ్చిన ప్రతినిధుల నాహ్వానిస్తూ నినాదాలు మిన్నుముట్టించారు. సోవియట్ ప్రతినిధిని గూడ చాల అభినందించారు. తనమీద వారంటువున్నా రహస్యంగా తప్పించుకుని వచ్చిన శ్రీ విద్యార్థి జైలునుండి అప్పుడే విడుదలై వచ్చిన జమాల్ అనే విద్యార్థి (ఈజిప్టు ప్రతినిధులు) వలస రాజ్యాలతరపున వుపన్యసించారు.

(1) ఫాసిజాన్ని రూపుమాపి యుద్ధాలను అరికట్టాలని (2) పునర్నిర్మాణము. (3) విద్యార్థులు నూతన ప్రపంచం నిర్మించాలి. అనే విషయాలపై కమిషన్లు జరిపారు.

మన ప్రతినిధులు వీటిలో చాల ప్రముఖపాత్ర వహించారు. పునర్నిర్మాణమనే కమిషనులో సోవియట్, యూగోస్లావ్ రిపోర్టుల తర్వాత మన విద్యార్థుల రిపోర్టును ప్రతినిధులంతా కొనియాడారు.

నిబంధనకమిటీలోగూడ మన ప్రతినిధులు ప్రముఖపాత్ర వహించారు. మిగిలిన అభివృద్ధికర విద్యార్థులతో కలిసి సామ్రాజ్యవాదులు నశించాలని, వలసదేశాలలోని విద్యార్థులు సాగిస్తున్న స్వతంత్ర పోరాటాలను బలపర్చాలని కోరారు. నిబంధనావళిలో వీటిని చేర్పించారు. మన దేశానికి ఆరు స్థానాలను (మూటికి సమాన ప్రాతినిధ్యం) కౌన్సిల్లో యివ్వటానికి కమిటీ ఆమోదించింది.

స్పెయిన్‌లో 6 సంవత్సరములనుండి జైలుజీవితం గడుపుతున్న 23 ఏండ్ల యువతి జైలునుండి తప్పించుకుని సరాసరి మహాసభకు వచ్చింది. ఆమె మూడు రోజుల క్రితం మాడ్రిడ్ విద్యార్థి నాయకుడైన జ్యూలియంచ్‌వాన్‌కు ప్రభుత్వం వురిశిక్ష విధించిందన్న వార్త తెలియజేసింది. స్పెయిన్ ప్రభుత్వాన్ని ఖండిస్తూ యీ విద్యార్థి నాయకుని వెంటనే విడుదల చేయాలని అ॥భా॥వి॥ ఫెడరేషన్ ప్రతినిధి గౌతమ్ చటోపాధ్యాయ తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

ఫ్రాంకోచర్యను ఖండిస్తూ, ఫ్రాంకో విషయంలో తప్పకకలుగజేసుకోవాలని మిత్రరాజ్యసమితికి టెలిగ్రాములు పంపుటకు ఇండియా, మెక్సికో స్పెయిన్ యుగోస్లావియా, ఫ్రాన్సు, ఇంగ్లండు ప్రతినిధులతో గూడిన ఒక ప్రత్యేక కమిటీని వేశారు.

సోవియట్, బాల్కన్, వలసదేశాలనుండి వచ్చిన ప్రతినిధులు ఇండియా అంటే సోదరభావాన్ని చూపారు. మనలను గూర్చి చాల తెలిసికున్నారు.

కాని విద్యార్థి కాంగ్రెసు ప్రతినిధులు మనదేశానికి వచ్చిన కాస్త గౌరవాన్ని మలిన పర్చారు. ప్రెసీడియమ్ నిబంధనావళి కమిటీ కౌన్సిళ్ళకుయిచ్చినసమానప్రాతినిధ్యానికివీరు, ముస్లింఫెడరేషన్ వ్యతిరేకించారు. ఈవిషయాలలో "క్రెడెన్షియల్ కమిటీవద్ద" (ప్రతినిధుల అర్హతను విచారించేకమిటీ) మహాసభ ప్రారంభానికి పూర్వమే వీరు చాల ఆందోళన చేశారు కాని లాభంలేకపోయింది. "భారతీయ విద్యార్థులలో ఐక్యతలేదు. ఎప్పుడు పోట్లాడుకుంటూ వుంటారు" అనే అభిప్రాయాన్ని మాత్రం ప్రతినిధులలో కలుగజేయటంలో సఫలతపొందారు. విద్యార్థి ఫెడరేషన్ మాత్రం చాల సమంజసంగా, ఐక్యతకోసం కృషిచేస్తున్నది, కాని విభేదాలు చాల పాతుకుపోయినవని ప్రతినిధులందరూ గ్రహించారు.

మన ప్రతినిధులు సూచించినట్లుగా ముగ్గురికి సమానంగా ప్రెసీడియమ్‌కు 3, నిబంధన కమిటీకి 3, స్థానాలు యిచ్చారు. ముస్లిం విద్యార్థులనుదీనికిఅంగీకరింపచేయుటలో జయమొందాం. ఇందుకుప్రతినిధులంతా సంతోషించారు. మహాసభను ఆహ్వానించినకమిటీకార్యదర్శి గ్రహమాన్ మనప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించాడు. మనప్రతినిధులు మన దేశంలోని క్షామం, నిర్బంధ విధానం, విద్యార్థి పోరాటాలకుసంబంధించిన ఫోటో ప్రదర్శనం ఏర్పాటుచేశారు. దీనినిచూచి ప్రతినిధులు ఉప్పొంగిపోయారు. మన ప్రతినిధియైన గౌతమ్ చటోపాధ్యాయ ప్రపంచ విద్యార్థి వర్కింగుకమిటీకి ఎన్నుకోబడ్డాడు. గౌతమ్ ఎక్కువ ఓట్లు సంపాదించిన వారిలో 5 వ వాడుగా వచ్చాడు. ప్రపంచ మహాసభను ఏర్పాటుచేసిన ప్రాతినిధ్యానికి యిప్పటికి విద్యార్థి కాంగ్రెసు అంగీకరించలేదు.

హైద్రాబాద్ సంస్థాన విద్యార్థు

పోలీసు లాఠీలను తుపాకుల నెదు

ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని నిరసిస్తూ

విద్యార్థుల పోరాటానికి కార్మికుల

సెప్టెంబరు 24 వ నాడు సూర్యాపేటలో విద్యార్థులపైన, నిజాం జమీందారీ ప్రభుత్వపు పోలీసుల లాఠీచార్జి చేశారు. 30 వ తేదీన, హైద్రాబాదులో 8000 మంది విద్యార్థులు అసమ్మతి ప్రదర్శనం చేశారు.

పోలీసు లాఠీలతో, విద్యార్థి ఉద్యమాన్ని అణచివేయడానికి పూనుకున్న నిజాం ప్రభుత్వపు సవాలును, హైద్రాబాదు విద్యార్థులు అంగీకరించారు.

ఒకవైపు రాజీ సంభాషణలు, మరొకవైపు, ప్రజలలో విప్లవజ్వాలలు

స్టేటు కాంగ్రెసునాయకులు, ప్రజల్లో వస్తూవున్న నవవిప్లవ చైతన్యాన్ని ఆధారంగా చేసుకొని, పోరాటం నడిపించడానికి ముందుకురాక, ప్రభుత్వంతో రాజీబేరాలు సాగించుచున్నారు. ఇత్తెహాదుల్ ముసల్మానువారు, పోటీసంఘాలు పెడుతూ, ప్రజా ఉద్యమం ముందుకు పోయే ప్రతి చర్యను వ్యతిరేకించుతున్నారు. ప్రభుత్వం ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజా ఉద్యమంపై పెద్ద ఎత్తున దాడిచేసి, అణచివేయడానికి నల్లగొండజిల్లాలో పోలీసు రాజ్యం స్థాపించి కూర్చున్నది.

ఈ పరిస్థితులలో విద్యార్థులు, తమ స్కూళ్ళను వదలి, కాలేజీలను వదలి, బజారుల్లోకి వచ్చారు. పోలీసురాజ్యాన్ని నిరసించారు. ప్రజలు వారిని అభినందించారు.

హైద్రాబాదు ప్రభుత్వం, తన నిరంకుశ విధానాన్ని నిలబెట్టు కోటానికి, విద్యార్థులపై లెక్కలేని నిర్బంధాలు ప్రయోగించుతూవచ్చింది.

ఆంధ్రమహారాష్ట్ర, కర్నాటక విద్యార్థులకు మాతృభాషలో విద్యలేదు. వారి తమ యూనియనులను నిర్మించుకుంటే, అవి రాజకీయ సంస్థలనీ, వాటితో సంబంధం వుంచుకోగూడదని విద్యాశాఖ అధికారులు శాసించారు.

విద్యార్థులు లెక్కచేయలేదు. తమ యూనియనులద్వారా, పరీక్షల్లో తప్పిన వారికి తిరిగి పరీక్షలు ఏర్పాటుచేయడానికి, డిటెన్షనులు రద్దుచేయడానికి, స్కూళ్ళలో, కాలేజీలలో చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను హెచ్చించడానికి ఎప్పటి కప్పుడూ ఆందోళనచేస్తూ విజయాలు సాధించుతూ వచ్చినారు. విద్యావిధానంలో మార్పులకు ఆందోళన చేయసాగినారు.

ఈసంవత్సరపు వేసవికాలంలో కరీంనగరంలో విద్యార్థి యూనియన్ తరపున శిక్షణ తరగతులు నడుపబడినవి. హైద్రాబాదునుంచీ, వివిధ జిల్లాలనుంచీ విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగరు హైస్కూలు అధికార వర్గం తరగతులను అచ్చట నడిపించడానికి, స్థానిక విద్యార్థి యూనియన్ కారణమని అచ్చటి విద్యార్థి నాయకులను ముగ్గురిని స్కూలునుంచి తొలగించారు.

నిరంకుశ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమాన్ని అణచివేయడానికే తలపెట్టింది.

ఆందోళన

అధికారుల ఈ ప్రవర్తనకు అసమ్మతిగా కరీంనగరు విద్యార్థులు సమ్మె చేశారు. అప్పటినుంచి వారు అధికారులకు ఏమాత్రం లొంగక, ఆందోళన సాగించుతూవున్నారు.

దీనికి సానుభూతి ప్రకటిస్తూ, అధికారుల చర్యను నిరసన తెలుపుతూ, పోవం విద్యార్థియూనియన్లు తీర్మానాలు చేసినవి. యూనియన్ కేంద్రంవైపు నుంచి ప్రభుత్వంవద్దకు ఒకరాయబారం వెళ్ళిందికూడా. కాని ఫలితమేమీ కలుగలేదు.

సంస్థానంలోని ప్రజా సంస్థలన్నీ ప్రభుత్వపు ఈ చర్యను నిరసించినవి.

విద్యార్థులు కదిలారు

నిరంకుశ ప్రభుత్వం నుంచి తమ హక్కులను లాగుకోడానికి తీర్మానాలు మాత్రమే సరిపోవని విద్యార్థులు తెలుసుకొన్నారు. స్కూలునుంచి బయటికి కదలాలని నిశ్చయించారు.

నల్లగొండ, సూర్యాపేట హైస్కూళ్ళలో బలమైన విద్యార్థి సంఘాలున్నాయి. ప్రభుత్వాధికారులు, ఈసంఘాలను విచ్ఛిన్నము చేయడానికి 4 సంవత్సరాలనుంచీ విశ్వప్రయత్నం చేస్తూ వచ్చారు కాని, విద్యార్థులు వీరిచర్యలను ఎదిరించుతూ సంఘటిత పడినారు.

సుమారు నెలరోజులక్రిందనే నల్లగొండ హైస్కూలు విద్యార్థులు సమ్మె చేశారు. 1000 మందివున్న విద్యార్థుల నుంచి 700 (హిందువులు-ముస్లింలు) మంది పాల్గొన్నారు 500 మందితో గూడిన పెద్ద ఊరేగింపు బయలుదేరింది "విద్యార్థి యూనియన్ జిందాబాద్" "ఉపాధ్యాయుల సంఘాలు జిందాబాద్ "కరీంనగరు విద్యార్థులనుచేర్చుకోవాలి" "పోలీసు దౌర్జన్యాలు నశించాలి" అనే నినాదాలు మిన్నుముట్టుతూ వుండగా. ఊరేగింపు ముందుకుసాగింది. ఆకునూరు, పాలకుర్తి, కడివెండి, చందనపల్లిలో, స్త్రీలపై, ప్రజలపై, ప్రజాసేవకులపై అమానుషచర్యలుసాగించిన, పోలీసు అధికా వర్గంవుండే జిల్లా కేంద్రస్థానమిదే. అయినప్పటికీ, పోలీసులు జోక్యం కలిగించు కోడానికి గుండెలు లేకపోయినవి.

21 వ సెప్టెంబరు నాడు సూర్యాపేటలో సమ్మెజరిగింది. బహిరంగ సభకు అధికారులు అనుమతి ఇవ్వలేదు. అయినా విద్యార్థులు లెక్కచేయలేదు. వేయిమంది విద్యార్థులలో సుమారు 800 మంది సమ్మెలో పాల్గొన్నారు. అధికారుల చర్యలకు అసమ్మతిగా ఆరోజు మూడుసార్లు ఊరేగింపులు జరిపారు.

ఈ సమ్మె ఆరోజుతో ఆగిపోలేదు. సమ్మె సందర్భంలో తీసివేయబడిన 13 గ్గురు విద్యార్థులకోసం, మళ్ళసాగింది.

విద్యార్థులను కొట్టడానికి పోలీసుల నిరాకరణ

23 వ తేదీని లాఠీచార్జీకై వచ్చిన పోలీసులు లాఠీలు కిందపడవేశారు. ఎందుకు? విద్యార్థులు వారిని మానవులుగా వుండమని, 15 రూపాయిల జీతానికి, పసిపిల్లల నెత్తురు కండ్లచూడ వద్దని ప్రార్థించారు. ఇక విద్యార్థులను అణచివేయడం ఎవరిద్వారా?

ప్రజల సహకారం

24 వ తేదీ విద్యార్థి ఉద్యమంలో చారిత్రాత్మక దినం. విద్యార్థుల కోర్కెలను బలపరచుతూ మొదటిసారిగా ప్రజలు వీధుల్లోకి వచ్చారు. విద్యార్థుల ఇబ్బందులు తమ ఇబ్బందులుగా భావించి 300 మంది ప్రజలు - గుమాస్తాలు.

హమాలీలు, వ్యవసాయ తరగతి ప్రజలు - ఆం ప్రదర్శనం చేశారు. స్కూ విద్యార్థులంతా బయటికి ప్రజానీకంలో కలసిపో నారు.

ప్రభుత్వం ఎన్నిటినై వచ్చును గాని, విద్యార్థు ఐక్యతను మాత్రం సహిం హృదయులైన కొందరు

రత్లాం

దేశభక్తిబు

జులై 16 వ తేదీని పోలీసులు సజ్జాన్ మి తుపాకులు కాల్చడంవల్ల చనిపోయారు. 50 మంది తగిలాయి. ఈ దురంతాని సంస్థానప్రజలు విపరీతమై చేశారు. ప్రజల కళ్ళనీళ్ళు సంస్థానాధీశుడు శ్రీ కె. విచారణకర్తగా నియమిం

మున్షీ, క్రిందటి బొంబా మంత్రివర్గంలో పోలీసు కారం వహించాడు. దేశభ మించినవారు లేరని గర్విస్తూ ఈయనద్వారా నిష్పాక్షిక గుతుందని సంస్థానాధీశుడు

కాని, మున్షీ నిష్పాక్షిక కానేకాదు. సంస్థానాధీశుని మిల్లుమానేజింగు ఏజంట సేఠ్‌వద్ద, డబ్బుపుచ్చుకొని టుగా పనిచేయడానికొచ్చాడు

సెప్టెంబరు 8 వ తేదీ రత్లాంసంస్థానానికి వచ్చాడు. కూడా ఈయనవెంటనే ఉన్నా

నల్లజండాలతో ఆహ్వా

మున్షీ ఎందుకు వస్తున్నా కార్మికులముందే తెలుసు. లతో ఆయనను ఆహ్వానించ కుల్సు రైలుస్టేషనుకు వెళ్ళార మున్షీ స్టేషన్‌లో దిగలే దూరంలో ఉన్న మరొక సంస్థాన సైనికుల రక్షణతో ఏర్పాటుచేసిన బంగాళాకు వె

బూటకపు విచా

ఇక, ఆయన ప్రారంభి

2 లక్షలమంది భరత్‌పూర్ ప్రజలు

పోరాటానికి సిద్ధమవుతున్నారు

భరత్‌పూర్ సంస్థానంలో మూడు ప్రధాన రాజకీయ సంస్థలున్నాయి: 1. ప్రజా పరిషత్తు, 2. ముస్లింకాన్ఫరెన్సు, 3. రైతుసంఘం. ఈమూడు సంస్థలు నిరంకుశ పరిపాలనా విధానాన్ని నిర్మూలించి ప్రజాతంత్ర పరిపాలనను నెలకొల్పడానికి బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం ప్రారంభించాలని నిర్ణయించాయి. ఈ విషయం గతవారం ప్రజాశక్తిలో ప్రచురింపబడింది. ఇప్పుడు మరొక శుభవార్త వచ్చింది.

భరత్‌పూర్ సంస్థానంలో 2 లక్షల మంది ముస్లిం రైతాంగం నివసిస్తున్నారు. వారిని "మియో" అంటారు. సెప్టెంబరు 7 వ తేదీని 700 మంది "మియో" నాయకులు తిలకపురిలో సమావేశమయారు. 350 ప్రాంతాల నుంచి వారు వచ్చారు. వారంతా, ఐక్యకంఠంతో, రానున్న పోరాటంలో పాల్గొనాలని తీర్మానించుకున్నారు.

అంతేకాదు. సంస్థానోద్యోగులుగా పనిచేస్తున్న "మియో" రివెన్యూ అధికారులంతా వెంటనే రాజీనామాలీయవలసిందని హెచ్చరించారు.

ప్రజా ఐక్యత

"మియో" ప్రజల ఐక్యత ఒక్క ఉదాహరణవల్ల తేటతెల్లం అయింది. సంస్థానాధీశుడు కొన్ని బూటకపు సంస్కరణలు ప్రవేశపెట్టాడు. మంత్రి పదవులలోకి కొందరిని తీసుకుంటానన్నాడు. ఇందుకు గడువు సెప్టెంబరు 9-అని ప్రకటించాడు. కాని, ఆరోజున ఒక్కరుకూడా మంత్రిపదవుల ఎన్నికకు నామినేషను దాఖలుచేయలేదు! ఈ ఐక్యతను చీల్చడానికి సంస్థానాధికారులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కాని, అన్నీ భగ్నమయాయి. చివరకు సంస్థానాధీశుని తొత్తులుగా పనిచేసేవారు సహితము నామినేషనులు దాఖలుచేయలేదు:

ఈవిధంగా 2 లక్షలమంది ప్రజలు సంస్థాన ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించడానికి తయారవుతున్నారు. ఉత్తరువులకోసం ఎదురుచూస్తున్నారు.

బడా నాయకుల విచ్ఛిన్న ప్రయత్నాలు

ప్రజలు ఒకవైపు బ్రహ్మాండమైన పోరాటానికి తయారవుతూంటే, మరొకవైపు అఖిలభారత సంస్థాన ప్రజామండలి నాయకులు- జై నారాయణ వ్యాస్, హీరాలాల్ శాస్త్రి, గోకుల్ భాయిభట్- మహారాజుతో రహస్య సంప్రతింపులు ప్రారంభించారు. ప్రజల్ని పోరాటం నుంచి దూరం చేయడానికి, సంస్థానాధీశుని పన్నాగంలోకి ప్రజల్ని తోయడానికి వీరొక ప్లాను తయారు చేస్తున్నట్లు వదంతులు వ్యాపిస్తున్నాయి.

కాని, భరత్‌పూర్ ప్రజలు యీసారి మాత్రం బూటకపు "రాజీ" లకు లొంగరు.

విద్యార్థుల్లో విప్లవ చైతన్యం

తుపాకుల నెదిరించి నిలిచారు

విధానాన్ని నిరసిస్తూ ఐక్య ప్రదర్శనాలు

పోరాటానికి కార్మికుల సహకారం

చేస్తూ వచ్చారు కాని
ర్యలను ఎదిరించుతూ
.
రోజులక్రిందనే నల్ల
విద్యార్థులు సమ్మె
ందివున్న విద్యార్థుల
ందువులు-ముస్లింలు)
రు 500 మందితో
రేగింపు బయలుదేరింది
యన్ జిందాబాద్"
సంఘాలు జిందాబాద్
ర్థులనుచేర్చుకోవాలి"
ాలు నశించాలి" అనే
ముట్టుతూ వుండగా.
ందుకుసాగింది. ఆకు
, కడివెండి, చందన
, ప్రజలపై, ప్రజా
నుషచర్యలుసాగించిన,
వర్గంవుండే జిల్లా
అయినప్పటికీ, పోలీ
కలిగించు కోడానికి
యినవి.
ంబరు నాడు సూర్యా
జరిగింది. బహిరంగ
అనుమతి ఇవ్వలేదు.
లు లెక్కచేయలేదు.
విద్యార్థులలో సుమారు
సమ్మెలో పాల్గొన్నారు.
ర్యలకు అసమ్మతిగా
సార్లు ఊరేగింపులు జరి
ఆరోజుతో ఆగిపోలేదు.
లో తీసివేయబడిన 13
కోసం, మళ్ళసాగింది.
ను కొట్టడానికి
ల నిరాకరణ
లాఠీచార్జీకై వచ్చిన
లు కిందపడవేశారు.
ర్థులు వారిని మానవు
15 రూపాయిల
నెత్తురు కండ్లచూడ
రు. ఇక విద్యార్థులను
ఎవరిద్వారా?
సహకారం
విద్యార్థి ఉద్యమంలో
నం. విద్యార్థుల కోర్కె
చుతూ మొదటిసారిగా
కి వచ్చారు. విద్యార్థుల
ఇబ్బందులుగా భావించి
ప్రజలు - గుమాస్తాలు.

హమాలీలు, వ్యవసాయకూలీలు, మధ్య తరగతి ప్రజలు - అంతా అసమ్మతి ప్రదర్శనం చేశారు. స్కూలులో వున్న విద్యార్థులంతా బయటికి వచ్చి, తమ ప్రజానీకంలో కలసిపోవడానికి సిద్ధమైనారు.

ప్రభుత్వం ఎన్నిటినైనా సహించవచ్చును గాని, విద్యార్థుల ప్రజలమధ్య ఐక్యతను మాత్రం సహించదు. కర్కశ హృదయులైన కొందరు పోలీసులను తెచ్చి లాఠీచార్జి చేయించింది. దానిపై పట్టణమంతా విద్యార్థుల సహాయానికై కదిలింది. విద్యార్థులు రాళ్ళతో పోలీసు లాఠీలను ఎదిరించారు. తుపాకులు తెస్తే కాల్చమని ఎదురునిలచినారు.

హైద్రాబాదులో 8 వేల విద్యార్థుల ప్రదర్శనం

ఈచర్యలను నిరసిస్తూ 30వ తేదీన హైద్రాబాదులో 8000 మంది విద్యార్థులు సమ్మెచేశారు. హిందువులు, ముస్లింలు, జాతీయవాదులు, కమ్యూనిస్టులు, అంతా పాల్గొన్నారు. వందమంది విద్యార్థినిలుకూడాపాల్గొన్నారు

ఆరోజు ఏ దుకాణంలోనైనా, హోటళ్ళలోనైనా, వీధులలోనైనా, ఇంగ్లీషులోనైనా, సూర్యాపేట లాఠీచార్జి విషయమై చర్చలే. ఈవిధంగా హైద్రాబాదు అంతా ఈ సమస్యపై కదిలిపోయింది.

9 లక్షల జనసంఖ్య, కలిగిన హైద్రాబాదు పట్టణం సంస్థానపు రాజకీయపు కేంద్రం. ఇక్కడ విద్యార్థులు కదిలారంటే, సంస్థానమంతటా, కార్చిచ్చులా వ్యాపించిపోతుంది ఈ ఉద్యమం.

గుణపాఠం

స్టేటు కాంగ్రెసు, మజ్లీసునాయకులు వద్దంటున్నప్పటికి ప్రజలు తమ తమ సమస్యలపై ఐక్యపోరాటానికిముందుకు వస్తున్నారు. విద్యార్థులమధ్య ప్రజల మధ్య విప్లవయుతమైన ఐక్యత ప్రదర్శింప బడింది. నిరంకుశ అధికారవర్గానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలంటే ఇదొక్కటే మార్గం.

ప్రభుత్వానికి మిగిలిందేమిటి?

నిరంకుశ నిజాంప్రభుత్వం ఈ ఐక్య పోరాటాలను ఎదిరించలేదు. పోలీసు రాజ్యం ఎంతోకాలం జయప్రదం కాజాలదు. హిందూ-ముస్లిం అభివృద్ధి నిరోధకులను ఉపయోగించుకొని పట్టణాలలో మతకలహాలు, గ్రామాలలో పోలీసు రాజ్యం సాగించడానికి పూనుకుంటున్నది వరంగల్లు జిల్లాలో, పట్టణాలలో, నల్లగొండజిల్లాలో గ్రామాలలో ఈవిధానం అప్పుడే అమలులోకి వచ్చింది.

కాని ఈఎత్తులుసాగవు. హైద్రాబాద్ ప్రజలు మేల్కొన్నారు. విద్యార్థులు, కార్మికులు రైతులు తమ తమ సంఘాలలో సంఘటితమౌతున్నారు. అంతా కలసి ఐక్యపోరాటం సాగించడానికి సన్నద్ధమౌతున్నారు. తమ ఐక్యతను విచ్ఛిన్నం కానివ్వరు.

రత్లాం కాల్పులపై బూటకపు విచారణ

దేశభక్తిబురఖాతో మున్షీ కాల్పులను సమర్థించాడు!

జులై 16 వ తేదీని రత్లాం సంస్థాన పోలీసులు సజ్జాన్ మిల్లుకార్మికులపై తుపాకులు కాల్చడంవల్ల 10 మంది చనిపోయారు. 50 మందికి గాయాలు తగిలాయి. ఈ దురంతాన్ని ఖండిస్తూ సంస్థానప్రజలు విపరీతమైన ఆందోళన చేశారు. ప్రజల కళ్ళనీళ్ళు తుడవడానికి సంస్థానాధీశుడు శ్రీ కె. ఎం. మున్షీని విచారణకర్తగా నియమించాడు.

మున్షీ, క్రిందటి బొంబాయి కాంగ్రెస్ మంత్రివర్గంలో పోలీసుశాఖపై అధికారం వహించాడు. దేశభక్తిలో తనను మించినవారు లేరని గర్విస్తూ ఉంటాడు. ఈయనద్వారా నిష్పాక్షిక విచారణ జరుగుతుందని సంస్థానాధీశుడుప్రకటించాడు

కాని, మున్షీ నిష్పాక్షిక విచారణకర్త కానేకాదు. సంస్థానాధీశునివద్ద, సజ్జాన్ మిల్లుమానేజింగు ఏజంటయిన మోల్జీ సేఠ్‌వద్ద, డబ్బుపుచ్చుకొని వారి ఏజంటుగా పనిచేయడానికొచ్చాడు.

సెప్టెంబరు 8 వ తేదీని ఈయన రత్లాంసంస్థానానికి వచ్చాడు. మోల్జీసేఠ్ కూడా ఈయనవెంటనే ఉన్నాడు!

నల్లజండాలతో ఆహ్వానం

మున్షీ ఎందుకు వస్తున్నాదో రత్లాం కార్మికులముందే తెలుసు. నల్లజెండాలతో ఆయనను ఆహ్వానించడానికి కార్మికుల్సు రైలుస్టేషనుకు వెళ్ళారు. కాని, మున్షీ స్టేషన్‌లో దిగలేదు. మైలు దూరంలో ఉన్న మరొకచోట దిగి, సంస్థాన సైనికుల రక్షణతో మహారాజు ఏర్పాటుచేసిన బంగాళాకు వెళ్ళాడు!

బూటకపు విచారణ

ఇక, ఆయన ప్రారంభించిన విచారణ ఎంత "నిష్పక్షపాత" మైనదో చూదాం. రత్లాం సంస్థానంలో ప్రజామండలి అత్యధిక సంఖ్యాక ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థ, శాంతిసభ అనే మరొక సంస్థకూడా ఉంది. ఈ రెండిటిలో శాంతిసభ ప్రతినిధులు మాత్రమే ప్రజల తరపున సాక్ష్యం ఇవ్వాలనీ, ఇతరులెవరూ సాక్ష్యం ఇవ్వరాదనీ, మున్షీ మొట్టమొదటే, ఒక ప్రకటన చేశాడు.

అంతేకాదు. మొట్టమొదట సంస్థాన ప్రభుత్వం, శాంతిసభ లిఖితపూర్వకంగా తాము చెప్పదలచుకొన్నది వ్రాసిఇమ్మని తెలియజేశాడు. తరవాత సాక్షుల్ని తెచ్చుకోమన్నాడు. విచారణ పూర్తి అయిన తర్వాత, జవాబుచెప్పే అధికారం సంస్థానప్రభుత్వానికిచ్చాడు.

పోలీసులిచ్చిన అబద్ధపు స్టేట్‌మెంట్లను చక్కగా స్వీకరించాడు. ఆ స్టేట్‌మెంట్లలోని అంశాలు ఎంతవరకు నిజమో రుజువు చేయమని ప్రశ్నలు అడిగితే, ఆ ప్రశ్నలన్నింటినీ నిరాకరించాడు.

రహస్య విచారణ

కొందరు సాక్షులు "ప్రజల క్రోధాగ్ని"కి భయపడుతున్నారనే సాకుతో, వారిని రహస్యంగా విచారించవలసి యుటుందని మున్షీ సెప్టెంబరు 17 న మరో ప్రకటన చేశాడు. సంస్థానాధీశుని ప్రోద్బలంతోనే ఇది జరిగింది. దొంగసాక్ష్యాలిమ్మని, సంస్థానాధీశుడు దివాను కలిసి కొందరు ధాన్యం వర్తకుల్ని నిర్బంధించి తీసుకొచ్చారు.

ఇది మున్షీ మొట్టమొదట చేసిన ప్రకటనకే విరుద్ధం. ఎందువల్లనంటే, ఒక్క శాంతిసభ ప్రతినిధుల్నే విచారణ చేస్తానని ఆయనస్పష్టంగాతెలియజేశాడు.

పోలీసు సహాయంతో ప్రజల్ని బయటికి పంపివేశాడు

ఈ "విచారణ" తంతు అంతా చూచిన ప్రజల్లో అసంతృప్తి అంతకంతకు హెచ్చింది. వారేమిచేస్తారో అనే భయంతో మున్షీ, కోర్టు హాల్లో యితరులెవరూ ఉండకూడదని ఆజ్ఞాపించాడు. పోలీసులచేత ప్రజల్ని బయటికి పంపివేశాడు.

18 వ తేదీని ఆయన బహిరంగంగా కోర్టులో యిలా ప్రకటించాడు :

బహిరంగంగా కాల్పులను సమర్థించాడు

"సంస్థాన ప్రభుత్వపు ప్రతి పాలసీని వ్యతిరేకించే ఆందోళనకారులు కొందరున్నారు. వారే ప్రజల్ని యిలా తుపాకులతో కాల్పిస్తున్నారు. ప్రజల్ని తమవైపు ఆకర్షించడానికి ఇదొక ఎత్తు. 1930 లో మేముకూడా యిలాగే కొందరిని కాల్పులకు గురి చేయవలసి వచ్చింది. ఉద్యమం యొక్క తీవ్రతని ఎక్కువ చేయడానికదొక ఉపాయము. భారతీయుల మానసిక తత్వమే అది."

ఈ విధంగా, మున్షీ పోలీసు కాల్పులను బహిరంగంగా సమర్థించాడు.

కాని, ఈప్రకటనవల్ల కొరివితో తలగోక్కున్నట్లయింది! ఆ రోజు సాయంత్రమే శాంతిసభ కార్యనిర్వాహకవర్గం సమావేశమైంది. "శ్రీ మున్షీ అధికారులకు అనుకూలంగాను, ప్రజలకు వ్యతిరేకంగాను విచారణతంతునంతా నడుపుతున్నారు. గనుక న్యాయం కలిగే అవకాశం లేదు" అని తీర్మానం చేసింది. మున్షీని విచారణ కర్తగా తీసివేసి, మరొకరిని నియమించితే గాని పాల్గొన వీలులేదని తెలియజేసింది.

తోకముడిచి పరుగెత్తాడు!

సంస్థాన ప్రజా ఉద్యమంయొక్క పోకడను మున్షీ చూచాడు. వెంటనే, మూట- ముల్లెకట్టి, రైలు యెక్కాడు. విచారణనువాయిదావేస్తూ ప్రకటనచేశాడు

మున్షీ విచారణ నిష్పాక్షిక విచారణ కాదని ఛాలెంజి చేస్తూ ప్రజామండలి అధ్యక్షుడు ఒక ప్రకటన చేశాడు.

కమ్యూనిస్టులపై నేరారోపణలు పచ్చి అబద్ధాలు

శాంతిసభ ప్రతినిధులు సంస్థానాధీశునికొక పిటిషను పెట్టుకున్నారు. అందులో, మున్షీ విచారణ ఎలా బూటకమో రుజువుచేస్తూ, వివరాలు తెలియజేశారు. ఆయన కాల్పులను సమర్థింపజూచాడని విశదపరిచారు. ప్రజాందోళనకంతకూ కారకులు కమ్యూనిస్టులేనంటూ మున్షీచేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని స్పష్టంచేశారు. అలా ఆరోపించడం అసలు విషయాన్ని మరుగుపర్చడంతప్ప మరొకటి కాదన్నారు. ఎందువల్లనంటే, శాంతిసభ - కార్మిక సంఘం కమ్యూనిస్టుసంస్థలు కావన్నారు. ప్రజల సంస్థలన్నారు.

ఈ విధంగా, రత్లాం సంస్థానప్రజలు ఐక్యతతో సంస్థానాధీశుని పన్నాగాలను భగ్నంచేశారు. దేశభక్తి బురఖాతో ప్రజల్ని మోసంచేయడానికీ, ప్రజా ఉద్యమంలో చీలికలు తేవడానికీ, ప్రయత్నించిన మున్షీ ఎత్తులకు సరియైన జవాబు చెప్పారు.

తమ పంటను అపహరించితే రైతులు వూరుకోరు

పోలీసుల జమీందార్ల నిర్బంధవిధానం రైతు కూలీ ఐక్యతముందు పటాపంచలయింది

భూమిని ఆక్రమించుకునే యత్నాలను రైతులు సాగనివ్వలేదు

బాలియాజిల్లాలోని సుల్తాన్‌పూర్ రైతుఉద్యమానికి ఒక బలమైన ఆయువుపట్టు. ఈ గ్రామానికి చెందిన ఒకచెరువు కాశింబజారు (బెంగాల్) జమీందారీ ఏరియాలో ఉంది. ఈ జమీందారుకూడా కాంగ్రెసు శాసనసభ్యుల్లో ఒకడు.

నాలియా రైతులు 1942లో యు. పి. గవర్నర్ హేలట్ సాగించిన ఘోరమైన హింసావిధానాన్ని ఎదిరించి వీరోచితంగా పోరాడారు. ఎర్రజెండా నాయకత్వముక్రింద రైతులు ప్రదర్శించిన అపూర్వ ధైర్య సాహసాలు భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయదగిన ఘట్టాలు. రైతువర్గాన్ని పీల్చిపిప్పిచేసే జమీందారీ విధానానికి వ్యతిరేకంగా నేడు వారుసాగిస్తూఉన్న పోరాటాలు రైతాంగమంతటికి ఒక నూతనోత్సాహాన్ని కలిగిస్తున్నాయి. వారు చూపిస్తూన్న మార్గమే రానున్న నవయుగ ప్రభాతానికి ఆశాజ్యోతి. భారతస్వాతంత్ర్య భానూదయానికి అరుణరేఖ.

చేపలు పట్టుకోడానికి జమీందారు ఈచెరువును పల్లెకారులకు కౌలుకిచ్చాడు. అనేక సంవత్సరాలనుంచి పల్లెకారులు ఈ చెరువులో చేపలు పట్టుకుంటూ, చెరువులో నీళ్ళు ఎండిపోయినప్పుడు ఏదో ఒక పైరు వేసుకుంటూ ఉండేవారు.

పైరు పెరిగి పంటకు వచ్చే సమయములో గ్రామాధికారివచ్చి పేచీలుపెట్టి ఆపల్లెకారుల దగ్గరనుంచి డబ్బు గుంజుతూ ఉండేవాడు.

పోలీసుల బెదరింపులకు రైతులు లొంగలేదు

కాని ఈ సంవత్సరం రైతులు కరణానికి లంచం ఇవ్వదలచుకోలేదు. లంచం ఇవ్వకుండా పైరు కోయడానికి వీలులేదని కరణం అడ్డగించాడు. 400 మంది రైతులు 200 మంది రెడ్ వాలంటీర్లు కలసి పైరు కోయడానికి వెళ్లారు. కరణం పోలీసుస్టేషన్‌కు కబురుచేశాడు. లాఠీలతో పోలీసులు తయారయ్యారు. 'ఇక్కడ 145 సెక్షన్ ఉంది. వెళ్ళిపొమ్మ'ని పోలీసులు రైతుల్ని హెచ్చరించారు. "145 సెక్షన్ ఎక్కడఉందో మాకు కన్పించడంలేదు. ఇక్కడున్న పైరే మాకు కన్పిస్తున్నది." అని రైతులు మొఖం వాచేటట్లు సమాధానం ఇచ్చేకోత మొదలెట్టారు.

పోలీసులకు కాళ్ళు చేతులు చల్లబడ్డాయి. గ్రుడ్లు తేలవేశారు. చేతులు నలుపుకుంటూ 'ధైర్యంగా' వెనకడుగు వేశారు.

తప్పుడు కోర్టు తీర్పుల్ని బుట్టదాఖలు జేశారు

ఈ గ్రామంలోనే విష్ణురాయ్, శివనారాయణరాయ్ అనే ఇద్దరు భూస్వాములు ఒక రైతును పొలంలో నుంచి అక్రమంగా వెళ్ళగొట్టాలని ప్రయత్నించారు. పైరు కోసి సిద్ధంగా ఉన్న పంటను రైతుకు దక్కనివ్వకుండా భూస్వాములే అపహరించాలని చూశారు. కాని రైతు లందరు ఐక్యంగా నిలబడి భూస్వాముల్ని ఎదిరించారు. ఇక ఈ విధంగా లాభంలేదని భూస్వాములు 'పంచాయితీ'కి అంగీకరించుదామన్నారు పంచాయితీ నుంచి తిరిగి వచ్చేటప్పుడు జమీందారు తొత్తులు రౌడీలు రైతుల మీదబడి దారుణంగా కొట్టి హింసించారు.

రైతులు గత్యంతరం లేక కోర్టుకెక్కారు. కాని 'పంత్' పరిపాలనలో కూడా లంచగొండితనం ఒక్క పిసరైనా తగ్గలేదు. అధికారుల దుండగాలు నానాటికి మితిమీరిపోతూనే ఉన్నాయి. ఈనాటి తప్పుడు కోర్టులు జమీందారుల చేతుల్లో కీలుబొమ్మ లని వేరే చెప్పనవసరం లేదు. రైతులకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు జెప్పింది. లంచగొండి ఉద్యోగులిచ్చిన తప్పుడు నిర్ణయాలకు రైతువీరులు తల ఒగ్గదలచుకోలేదు.

"లంచగొండి కోర్టులో జమీందారు గెలిస్తే, పొలంలో మేము గెలుస్తాం" అని రైతులు గంభీర నినాదాలిచ్చారు.

పోలీసుల దాడి

రైతు, కమ్యూనిస్టు నాయకులు ఊళ్ళోలేని సమయంలో సబ్ ఇన్‌స్పెక్టరు కొందరు పోలీసులతో వచ్చి స్థానిక కమ్యూనిస్టు, కాంగ్రెసు, కిసాన్ ఆఫీసులమీద దాడిజేశాడు.

ఆఫీసుల్లో ఉన్న వర్కర్లను తీవ్రముగా కొట్టాడు. కమ్యూనిస్టుపార్టీ సభ్యుల ఇండ్లమీద కూడా దాడిచేసి కమ్యూనిస్టుల్ని, వారి సతీ, సుతుల్ని, బంధువుల్ని దారుణంగా హింసించాడు. ఏడుగురు కమ్యూనిస్టుల్ని అరెస్టు జేశాడు.

మీసాలు గొరిగించుకుంటానని సబ్‌ఇన్‌స్పెక్టరు ప్రతిజ్ఞ

పోలీసుల దురంతాల్ని చూచి సహించలేక రైతులు ఎదురుతిరిగారు. సబ్ ఇన్‌స్పెక్టరు రైతులమీద మండిపడుతూ "నేను ప్రధానమంత్రి పంత్ ఆర్డరుమీద ఇక్కడికి వచ్చాను. ఈఊళ్ళో ఎర్రజెండాను నామరూపాలులేకుండా తుడిచివేస్తాను. చూడండి నాతడాఖా" అన్నాడు. "1942 లో నేను కాంగ్రెసుజెండాను ధ్వంసంచేశాను. 1946 లో ఎర్రజెండాను ధ్వంసంజేస్తాను. ఎర్రజెండాను నాశనం చేయకపోతే ఈ నామీసాలు గొరుగించుకుంటాను" అని గ్రుడ్లురుముతూమీసాలు దువ్వాడు.

పార్టీఆఫీసుమీద పోలీసులు దాడిచేశారనే కబురు చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా ప్రాకింది. వెంటనే 500 మంది రైతులు కర్రలు బుజాలమీద పెట్టుకొని పార్టీఆఫీసును కాపాడుకోడానికి పరుగెత్తుకుంటూ వచ్చారు.

500 మంది రైతుల్ని చూచేటప్పటికి సబ్ ఇన్‌స్పెక్టరు గుండెలు గుబగుబలాడాయి. కాళ్ళు గడగడ వణికాయి. "పైఅధికారుల ఉత్తరువుప్రకారం నేను సోదాజేయడానికి వచ్చాను. ఇందులో నాదేమీ తప్పులేదు క్షమించండిబాబో" అని రైతునాయకుల్ని ప్రాధేయపడ్డాడు.

కాని రైతులు తమ ప్రాణప్రియమైన ఎర్రజెండాను అవమానించిన సబ్ ఇన్‌స్పెక్టరును తేలికగా క్షమించలేదు. సబ్ ఇన్‌స్పెక్టరు రైతులకు 'దాసోహం'అనీ, ఇకఎప్పుడూ ఈలాంటి బుద్ధితక్కువ పనులు చేయననీ, రైతుల్ని బ్రతిమలాడాడు. ఇంతకుపూర్వం తాను చిందరవందరజేసిన కాగితాలన్నిటినీ రైతులు జెప్పినట్లుగా మళ్ళీ యథాస్థానంలో ఉంచాడు. అరెస్టుజేసిన రైతుల్ని విడుదలజేశాడు. ఎలాగయితేనేం 'బ్రతుకు జీవుడా' అని బయటపడ్డాడు.

అదిమొదలుకొని ఈ సబ్ ఇన్‌స్పెక్టరు మళ్ళీ ఎక్కడ కన్పించినా "ఏమండీ, ఇంకామీసాలు గొరిగించుకోలేదేం?" అని రైతులు ఎగతాళి జేస్తూ ఉన్నారు.

రైతులకు కూలీలకు మధ్య తగాదాలు పెట్టాలని కుట్ర

రైతులకు కూలీలకు మధ్య తగాదాలుబెట్టి రైతుసంఘాన్ని చీల్చి దెబ్బగొట్టాలని జమీందారు మరో ఎత్తువేశాడు. రైతులువెంటనే ఈ కుట్రను గ్రహించి వ్యవసాయకూలీలకు కూలిని ఎక్కువ ఇచ్చారు. రైతు కూలీల్లో అభేద్యమైన ఐక్యత ఏర్పడింది. రైతు కూలీల క్షేమమే గ్రామ క్షేమం అనుకున్నారు.

వ్యవసాయ కూలీలంతా ఐక్యమై రైతులనుంచి తక్కువకూలి భూస్వాములనుంచి యెక్కువకూలి వసూలు చేయాలని నిశ్చయించుకున్నారు.

రౌడీల్లోకూడా మార్పు

బాలియాజిల్లాకు చెందిన పక్రీ అనే మరో గ్రామంలో షమ్‌షేర్ బహదూర్ సింగ్ అనే భూస్వామి ఎన్నాళ్ళనుంచో రైతులు సాగుజేస్తూవున్న భూమిని జబర్దస్తీగా స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించాడు. కాని రైతులు ఎదురుతిరిగి ఆ జమీందారుకి తగిన బుద్ధి జెప్పారు. రైతుల ఐక్యసంఘటనకు తాళలేక జమీందారు ఆ గ్రామంనుంచి పలాయనం చిత్తగించాడు. కాని రైతులను లొంగదీయాలనే ప్రయత్నం మాత్రం మానలేదు. ఒకరోజున కొందరు రౌడీలను ప్రోగుజేసి ఆ భూమిని బలాత్కారంగా స్వాధీనపరచుకోడానికి పంపించాడు. రౌడీలు కర్రలు, బడితలు తీసుకొని పొలందగ్గరకు వచ్చారు. రైతులు కూడా అందుకు సిద్ధమయ్యే ఉన్నారు.

రైతునాయకులు రౌడీల్నిసంబోధించి ఇలావిజ్ఞప్తిచేశారు. "మీరూ రైతుబిడ్డలే మేమూ రైతుబిడ్డలమే రైతులందరిని దోచుకుతినే జమీందారు చేతిలో మీరు కీలుబొమ్మల్లాగాఉపయోగపడుతున్నారు. ఇప్పటికైనా తెలివి తెచ్చుకోండి."

ఈ విజ్ఞప్తిని విని సగం మంది రౌడీలు రైతుల్లో వచ్చి కలసిపొయ్యారు. మిగతా సగంమంది పిక్కబలం జూపి పరుగు పుచ్చుకున్నారు.

జమీందారుల చేతుల్లో కాంగ్రెసు జెండా రైతుకూలీల చేతుల్లో ఎర్రజెండా

ఈ పోరాటాలద్వారా జిల్లా అంతటా పల్లెపల్లెలో రైతుసంఘం బలపడింది. ఎర్రజెండా ఎగురుతూ ఉంది. ఎర్రజెండా అంటే జమీందారులకు సింహస్వప్నం, రైతు కూలీలకు ఆశాజ్యోతి అయింది.

ఒకగ్రామంలో భూస్వాములకు వ్యవసాయకూలీలకు మధ్య తగాదా వచ్చింది. కూలీలు వెంటనే ఒక గుడ్డ పీలికకు ఎర్రరంగువేసి ఒక చెట్టుమీద కట్టారు. "ఎర్రజెండా ఎందుకు కట్టారు" అని కూలీల్ని ఒక భూస్వామి ప్రశ్నించాడు. "మీ జమీందారులంతా కాంగ్రెసు జెండా పుచ్చుకుంటే మేం ఎర్రజెండాగాక మరే జెండా పుచ్చుకొంటాం" అని కూలీలు సమాధానం ఇచ్చారు.

ప్రజా ప్రభుత్వాలపైనే ఆధారపడాలి

ఆహారపదార్థాల విషయమై ప్రభుత్వ కర్తవ్యం

ఢిల్లీ, అక్టోబరు 2

ఇండియా ప్రభుత్వం తరఫున ప్రపంచ ఆహార మహాసభకు ప్రతినిధిగావెళ్ళి, ఇండియాకుతిరిగివచ్చిన వి. కె. ఆర్. వి. రావు, ప్రస్తుత ఆహార పరిస్థితిని వివరిస్తూ ఒక ప్రకటనచేశారు. రానున్న 2 నెలలు, భారత దేశానికి గడ్డురోజులన్నారు. యీ క్లిష్ట పరిస్థితినుంచి బయటపడాలంటే, ప్రజలు తినే ఆహార పదార్థాలు ఇంకా తగ్గించుకోవలసియుంటుందన్నారు.

అమెరికానుంచి ఇండియాకు ఆహారపదార్థాలు రావాలంటే, 6 వారాలు పడుతుంది గనుక, వెంటనే బ్రిటను తాను తెప్పించుకొనే కెనడా ధాన్యాన్ని ఇండియాకు పంపవలసిందని (అమెరికా ధాన్యానికి బదులుగా) తాత్కాలిక ప్రభుత్వం విజ్ఞప్తి చేయడం అవసరమన్నారు. ఆస్ట్రేలియాలో పండే మిగులు ధాన్యాన్నికూడా ఇండియాకు పంపమని విజ్ఞప్తి చేయాలన్నారు.

"బ్రిటన్ ఇండియాకు వెంటనే 2½ లేక 3 లక్షల టన్నులు పంపితేగాని, ఇండియా పరిస్థితి చక్కబడదు."

అని రావుగారు తెలియజేశారు.

దీనిఅర్థం ఏమిటి? రావుగారు ఆహార పదార్థాలకోసం బ్రిటిష్ ప్రభుత్వం ముందు ప్రాధేయ పడవలసిందిగా కాంగ్రెసు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాడన్నమాట.

మొదటి ప్రపంచయుద్ధం అయిపోయిన తర్వాత, అప్పటి అమెరికన్ అధ్యక్షుడు హూవర్ సోషలిస్టు భావాలతో ఏర్పడిన నూతన ప్రజాప్రభుత్వాలను అణచడంకోసం, ఆహారపదార్థాల సప్లయిని ఒక ఆయుధంగా ఉపయోగించాడు.

బ్రిటన్, అమెరికాల ఎత్తులు

ఈనాడు, "మిత్రరాజ్య క్షామనివారణ సంఘం" గ్రీక్‌రాచరికానికి, చైనా కొమిన్‌టాంగ్ ప్రభుత్వానికి విరివిగా సప్లయిలు పంపుతూ, అక్కడి ప్రజా ఉద్యమాలను అణచివేయజూస్తోంది. ఆక్రమితజర్మనీలో సోవియటుకు వ్యతిరేకంగాను, మధ్య యూరపులో నూతన ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు వ్యతిరేకంగాను, ఎన్నో ఆటంకాలు పెడుతోంది. నిన్నటినుంచి యుక్రైన్ (సోవియటుకు) కు పంపే ఆహార పదార్థాలు కూడా పంపడం మానివేసింది.

ఈవిధంగా, అంతర్జాతీయ వ్యవహారాలలో బ్రిటిష్ - అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ పెత్తనాన్ని నిలబెట్టుకోడానికి యితర దేశాలపై, రాజకీయోద్దేశాలతో, ఒత్తిడి తీసుకొస్తున్నారు.

బ్రిటన్‌లో నేడు కరడుగట్టిన సామ్రాజ్యవాది, బెవిన్ అధికారంలోఉన్నాడు. కెనడాకు ప్రధాని మెకన్జీకింగ్. ఇతడు పూర్వం, సోవియటు గూఢచారులు కెనడాలో పనిచేస్తున్నట్లు అబద్ధపు ఆరోపణలుచేసి, సోవియట్ రాయబారిని "గౌరవహీనుడు" అంటూ ప్రకటించాడు. కాని, యివన్నీ ఆధారరహితమని రుజువయింది. ఆరాయబారినే సోవియటు ప్రభుత్వం 2 రోజులక్రితం బ్రిటన్‌కు రాయబారిగా నిర్ణయించింది. మెకన్జీకింగు నోరు తెరచుకొని చూస్తూ కూర్చోవలసి వచ్చింది.

ఇక ఆస్ట్రేలియా విషయం. మిత్రరాజ్యసమావేశంలో ఆస్ట్రేలియా ప్రతినిధి ఇవాట్, ప్రతితీర్మానానికి వందలాది సవరణలతో సోవియటును ఓడించడానికి ప్రయత్నించిన ప్రబుద్ధుడు. మిత్రరాజ్య సమావేశాన్ని ఇవాట్ హాస్యాస్పదమైన సమావేశంగా తయారుచేశాడు. అట్టి ఇవాట్ నెహ్రూ ప్రభుత్వంపట్ల ఎట్టి వైఖరిని ప్రదర్శిస్తాడు? విదేశ వ్యవహారాలలోను, ఆర్థికవ్యవహారాలలోను, వాణిజ్య సమస్యలపైన. నెహ్రూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వతంత్ర విధానం అవలంబించిననాడు. ఇవాట్, తాను ఇండియాకుపంపే ఆహార పదార్థాలకు బదులుగా అనేక సౌకర్యాలు ఇమ్మని, తీర్చరాని కోర్కెలు కోరుతాడు.

రేషన్ల తగ్గింపువల్ల ప్రజల్లో అసంతృప్తి

దేశంలో ఇప్పుడు అమల్లో ఉన్న రేషన్లను ఇంకా తగ్గించి 6 లేక 7 ఔన్సులతో సరిపుచ్చుకోమని గాంధీజీ యీ మధ్య ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఇది కాంగ్రెసు పరిపాలనక్రింద ఉన్న ప్రజా సామాన్యానికే అర్థం కావడంలేదు. మన పొరుగు రాజ్యాలు (ఇండొనీషియా, జావా మొదలైనవి) లక్షల కొద్ది టన్నులసప్లయి చేయడానికి సిద్ధంగా ఉంటే ఎందుకు వాటిని తెప్పించుకోగూడదని అనేకులు ప్రశ్నిస్తున్నారు. "ఓడలు చాలవు" అనీ, "దర్యాప్తులు చేయాలి" అనీ "ఇతర దేశాలు తమ పాత పద్ధతులను విడనాడుకోవడం సాధ్యంకాదు" అనీ ప్రకటనలు చేయడం పాత నిరంకుశ విధానానికి నకలుగానే భావిస్తు[illegible]రు.

బర్మానుం[illegible] లక్షటన్నుల బియ్యం

ఒకవైపు [illegible]హూ, విదేశాంగ వ్యవహారాలలో అతి [illegible]ందకొడిగా నడుస్తూంటే, మరొకవైపు [illegible]ర్మాప్రభుత్వపు నూతన ఉపాధ్యక్షుడు, [illegible]సాన్, అధికారం స్వీకరించిన 24 [illegible]ంటలలో, ఇండియాకు 1 లక్ష టన్నుల [illegible]య్యం పంపడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించడం సామాన్య ప్రజల్లో ఆశ, సంతృప్తికలిగించింది. ఇండొనీషియా ప్రధాని షారీర్, తాను వాగ్దానంచేసిన ఆహార ధాన్యాలను క్రమంగా ఇండియాకు విడుదల చేయడం చాలమందిలో సంతృప్తికలిగిస్తోంది.

ఇండియా పొరుగురాజ్యాలతో సంబంధం పెట్టుకోవాలి

భారతీయుల్ని కరువు కాటకాలనుంచి రక్షించాలంటే, నెహ్రూ-రాజేంద్రప్రసాద్‌లు అంగ్‌సాన్‌వంటి బర్మా నాయకులతోను, షారీర్‌వంటి ఇండొనీషియన్ నాయకులతోను, స్టాలిన్ మాలొటావ్‌లతోను, మధ్య ఆసియా సోవియటు రిపబ్లిక్కులతోను, రాజ్యాంగ సంబంధాలు పెట్టుకోవలసియుంది. ఇవన్నీ ఇండియాకు పొరుగుదేశాలు గనుక, తప్పక ఇండియాకు సహాయం చేస్తాయని జన సామాన్యం అభిప్రాయపడుతున్నారు. బ్రిటన్, అమెరికా వంటి సామ్రాజ్యదేశాలతోనూ, వాటి అడుగులకు మడుగులొత్తే యితర రాజ్యాలతోను స్నేహం చేయడంవల్ల ఇండియాకు లాభం కలుగుతుందనుకోవడం భ్రమ.

జమీందార్లు చేస్తున్న అన్యాక్రాంతాలను పూర్తిగా నిషేధించాలి

(4 వ పేజీ తరువాయి)

నుండి రైతులను తొలిగిస్తానికిగాని, భూములను అమ్ముటకుగాని, జమీందార్లకు ఎట్టి హక్కులేదు. ఈనాడట్లు చేసేవన్నీ దౌర్జన్యాలే, అక్రమాలే.

కాంగ్రెసు మంత్రివర్గం వెంటనే వీటిని ఆపాలి. తాము జమీందారీ పద్ధతి రద్దుచేసేలోగా, జమీందార్లు ఎట్టి అక్రమాలు చేయటాన్ని సాగనీయకూడదు.

జమీందారీ విధానం రద్దుచేస్తామన్న తమ నిర్ణయాన్ని బహిరంగపర్చి, వూరుకున్నచో, జమీందార్లు ఇట్టి అక్రమాలను సాగనిస్తానికి, అవకాశాన్ని కల్పించటమే అవుతుంది. ఏరైతులకు తాము న్యాయాన్ని కలుగచేస్తామంటున్నారో, వారికి అన్యాయాన్ని చేయటమే అవుతుంది. కాబట్టి వెంటనే శిస్తువసూళ్ళు మినహా ఎస్టేట్లలో జమీందార్లు గావించే ఏయితర చర్యలు చెల్లనేరవని ప్రభుత్వం ప్రకటించాలి.

జమీందార్ల ఎత్తులు

1905 ఎస్టేటు ల్యాండుబిల్లు ప్రవేశపెట్టబడినప్పుడుకూడా జమీందార్లు ఇట్టిపద్ధతులనే అవలంబించారు. ఒక్క ఉదాహరణ చెప్పుతాను, మునగాల ఎస్టేటులో నరసింగమ్మ దొరసానిపేరిట నరేంద్రరెడ్డి పేరుగల జమీందారు మూడవ కుమారునిపేర ఎస్టేటులో వందలు' వేల ఎకరాలభూమి వున్నది. వీరికీభూమి ఎక్కడనుండి వచ్చినది? స్వార్జితమా? 1908 నాటికిగాని ఎస్టేటు ల్యాండు అక్టుగా ఈబిల్లు ప్యాసుకాలేదు. ఈలోగా లక్షలకొలది ఎకరాలభూమిని అన్యాక్రాంతంచేయటం, శిస్తునుపెంచటం, బినామీపట్టాలను వుట్టించటం, స్వంత కమతాలపేర నమోదుచేయటంజరిగింది. జమీందారీ పలుకుబడిగల శాసనసభ, ఎస్టేటు ల్యాండుఅక్టుద్వారా వీటన్నిటిని చట్టసమ్మతంమాత్రం చేసింది.

మళ్ళీ జమీందార్లు ఇట్టినాటకాన్నే ఆడుతున్నారు. ప్రకాశంబిల్లుగాని, జమీందారీ పద్ధతిని రద్దుచేయుటకై బిల్లుగానీ, వస్తోందని గుర్తించారు. మంత్రులు పదేపదే చేసేప్రకటనలు వీరికి హెచ్చరికలుగా ఉపయోగపడుతున్నవి. తొందర తొందరగా తమపనితాము చేసుకుంటున్నారు. రేపు ఏఅక్టువచ్చినా వీటికి వర్తించదుగదా? వీటిని చట్టసమ్మతము చేయుటమేగదా అనే ధీమాతో వీరు ప్రవర్తిస్తున్నారు. ఇప్పుడేకాదు గతపర్యాయం కాంగ్రెస్ మంత్రివర్గం రాబోతుందనగానే వీరు లెక్కలేనన్ని అక్రమాలుచేశారు. కాబట్టి కాంగ్రెసు మంత్రివర్గం త్వరగా చర్యగైకొనాలి. ఇట్టి జమీందారీ అక్రమాలను పూర్తిగా నిషేధించాలి.

రైతాంగం యీవిషయాల్లో బహు జాగ్రత్తగావుండాలి. ఎన్నిచట్టాలుచేయబడ్డా తాము అశ్రద్ధగావుంటే, ప్రయోజనమేమీ వుండదు. ఎస్టేటుల్యాండు అక్టు సెక్షన్ 21 వుండనేవుంది. కాని ఎన్ని దొంకలు, స్మశానాలు, గోఖాములు జమీందార్లచే అక్రమించబడలేదు? ఎన్ని సందర్భాలలో కలెక్టర్లు వాటిని ఆపగల్గారు? పబ్లిసిటీ ఆఫీసరు సెక్షన్ 21 గుర్తుచేస్తూ ఎన్నిప్రకటనలు చేస్తేమాత్రం ప్రయోజనమేమిటి? తమకు హక్కుగల భూములు వగైరాలను రైతులు కాపాడుకోవాలి. జమీందార్లు అక్రమాలు చేయకుండా చూడాలి. సంఘబలంతో తమ హక్కులను నిలబెట్టుకోవాలి. జమీందారీపద్ధతిని వెంటనే రద్దుచేయుటకై మంత్రివర్గం పూనుకొనునట్లు ఆందోళన జేస్తూ, అది నెరవేరనంతవరకూ తాము తమ భూములను ఇతరములను జమీందార్లు అక్రమించకుండా ఐక్యతతో కాపాడుకోవాలి.

నజరానాలపేరుతో భూములను కొనటం మానాలి. యీ భూములపై హక్కులు తమవేననీ, జమీందారీ పద్ధతి రద్దయిన పిమ్మట, యీభూములు పేదరైతులకూ, వ్యవసాయ కూలీలకూ సాగుకీయబడతాయనీ గుర్తించాలి. కాబట్టి యీలోగా వీటిని అన్యాక్రాంతం చేయకుండా ఆపుచేయవలసినదిగా కోరుచున్నాము.

బీదవాళ్ల బాధ్యతలు

(6 వ పేజీ తరువాయి)

వాళ్ళు త్యాగాలుచేసే రోజులు పోయాయి. ఇక బీదవాళ్ల త్యాగంచేసే రోజులొచ్చాయి. బీదవాళ్ళు తిండి అడగరాదు. బట్ట అడగరాదు. మంచినీళ్ళు కూడా అడక్కుండా పని చెయ్యాలి. పనిచేసి ప్రపంచాన్ని ఉద్ధరించాలి. వాళ్ళు రాజకీయాలజోలికి రాకూడదు. రాజకీయాలు పెద్దవాళ్ళు చూస్తారు. శేవుమళ్ళా దేవుడు మేలుచేసి యుద్ధమేవస్తే అందరికీ పనిఉంటుంది. మళ్ళీ డబ్బు పెరిగిపోతుంది. నీళ్ళు ప్రవహించినట్లు ప్రవహిస్తుంది. అందరూ ఫాక్టరీల్లోనూ సైన్యంలోను చేరిపోవచ్చు. దేశంలో కోటీశ్వరుల సంఖ్య పెరిగిపోతుంది. కరువుల్లో, యుద్ధాల్లోనూ చచ్చినవాళ్ళు దావగా మిగిలినవాళ్ళందరూ సుఖంగా ఉంటారు. కొనటానికి వస్తువులు దొరకవేమోగాని కొనడానికి లోటెడంతడబ్బు.

ఇలాకాక ఈబీదప్రజలు సమ్మెలుసాగించి రష్యాకు విరుద్ధంగా యుద్ధప్రయత్నంచెయ్యం అనిపేచీలుపెట్టారో, రష్యావచ్చిమనినెత్తినెక్కి కూచుంటుంది. అందరిచేతా పనిచేయిస్తారు. సమ్మెలనటానికుండదు. అందరినీ బలవంతాన బడికిపంపిస్తారు. ట్రూమన్, చర్చిల్ ఫ్రాంకో మొదలైన పెద్దలదృష్టిలో మనం పతితులమై పోతాం. అంతేమనగతి!

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24—0—0
అర్ధ సం॥ చందా	12—0—0
మూడునెలలకు	6—0—0
నెలకు	2—0—0
వారపత్రిక సం॥ర చందా	9—0—0
అర్ధ సం॥ర చందా	4—8—0
విడిపత్రిక	0—1—0
వారపత్రిక	0—3—0

ప్రజలమేలుకు సోవియటు చర్యలు

—— తెలుగు పత్రికల అపార్థాలు ——

తాపీ మోహన్‌రావు

ఇండియా యుద్ధ పరిస్థితుల్లో చిక్కుకున్న రోజులవి. విదేశాలనుండి దిగుమతులకు ఏమాత్రం అవకాశంలేకుండాపోయింది. దేశంలోని ఆహార ఉత్పత్తిని అతిజాగ్రత్తగా ఉపయోగించవలసిన అవసరం ఏర్పడింది. అది ప్రజల జీవన్మరణసమస్య అయింది.

ఆ క్లిష్ట పరిస్థితుల్లో బయలుదేరారు తిండి దొంగలు, దొంగవర్తకులు. స్వలాభాలకోసం సోదర ప్రజల ప్రాణాలతో, సోదరీమణుల మానాలతో చెలగాటలాడారు. బెంగాలు, ఆంధ్ర, మొదలయిన రాష్ట్రాల్లో లక్షలకొలది ప్రజలను దుర్మరణంపాల్జేశారు; ఒక్కొక్క జీవానికి వేయి రూపాయిలు చొప్పున ఆర్జించారు. నిరంకుశ అధికారవర్గం, లంచాలు మరిగి ఈ కిరాతకులకు అన్నివిధాల తోడ్పడింది.

యావద్భారత ప్రజానీకం, ఒక్క గొంతుతో అడిగింది - తిండిదొంగలను, లంచగొండి ఉద్యోగులను కఠినంగా శిక్షించాలని. ప్రజానాయకుడు నెహ్రూ, జైలునుండి బయటికి అడుగుపెట్టగానే అన్నాడు - తిండి దొంగలను ఉరితీయాలని.

కాని, ఆనాడు ఢిల్లీలో ఉన్నది నిరాయి నిరంకుశప్రభుత్వం. కాబట్టి అలాంటి పని ఏమీ చేయలేదు. అక్కడ ప్రజా ప్రభుత్వమే ఉండి, అది అలాంటి కఠినచర్యలే తీసుకొని ఉన్నట్లయితే ప్రజాశ్రేయస్సునుకోరే ప్రతి వ్యక్తి దానికి జేజేలు కొట్టేవాడు. దానిధైర్యస్థైర్యాలకు, బలానికి అదొక నిదర్శనంగా పరిగణించేవాడు. గర్వపడేవాడు. అంతేగాని ప్రభుత్వ విధానానికి దేశంలో విముఖత పెరిగిందనిగాని, దేశంలో అశాంతి బయలుదేరిందనిగాని, ఎవరైనా వ్యాఖ్యానిస్తే ఏమనాలి? అభివృద్ధినిరోధకులనీ, ప్రజాస్వామిక వ్యతిరేకులనీ ఆ వ్యాఖ్యాతలను ఖండించడానికి సందేహం అక్కర్లేదుకదా?

"సోవియటులో జరిగిందేమిటి?

సోవియటులో సమిష్టి వ్యవసాయక్షేత్రాల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిన కొంతమంది ప్రభుత్వోద్యోగులపైని ప్రభుత్వం ఇటీవల కఠిన చర్యలు తీసుకుంది. ప్రజల పట్ల తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించని కొంతమంది రచయితలను తీవ్రంగా విమర్శించింది.

సమిష్టి వ్యవసాయక్షేత్రాల్లో స్వలాభదృష్టితో ప్రవర్తించడం అంటే,సోవియటులో ఆహార పదార్థాల కరువుకు దారితీయడమే అవుతుంది. గత అయిదు సంవత్సరాల యుద్ధ పరిస్థితుల్లో దేశం దృష్టిఅంతా యుద్ధరంగంపైలగ్నమైఉండడాన్నిఅవకాశంగాతీసికొని,కొంతమందివ్యక్తులుసమిష్టిశ్రేయస్సును విస్మరించి స్వలాభంకోసం ప్రాకులాడి ఉండవచ్చు. కాని సోవియటు సమాజ వ్యవస్థలో ఇటువంటివారు ఎక్కువకాలం నిలవలేరు. అక్కడి ప్రభుత్వోద్యోగులను నిర్దాక్షిణ్యంగా విమర్శించగల హక్కు ప్రజలకుంది. అపరాధి అయిన అధికారిపై అతనెంత పెద్ద హోదాలో ఉన్నాసరే ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంటుంది. సమిష్టి వ్యవసాయ క్షేత్రాల్లో అధికారం దుర్వినియోగానికి పాల్పడిన ఉద్యోగుల విషయంలోకూడా జరిగిన దింతే.

"నిగ్గులేకుండా నిరంకుశ అధికారాలను, అక్రమ ప్రవర్తనను, కొంతమంది అధికార్లు కొన్ని సంస్థలు సాగించాయి. ఇటువంటి ప్రవర్తన సమిష్టి వ్యవసాయక్షేత్రాల అభివృద్ధికి, తద్వారా ప్రజాశ్రేయస్సుకు భంగకరం" అని వీరిని శిక్షిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటన తెలిపింది.

"సమిష్టి వ్యవసాయక్షేత్ర భూములను తమ స్వంత ఆస్తిలాగా కవులుకిచ్చి స్వార్థంకోసం ధనం ఆర్జించారు. ఆ విధంగా ఆక్షేత్రాల సమిష్టిస్వభావాన్ని మార్చి, వ్యక్తిగత ఆస్తి విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టజూచారు" అని ఈ అధికార ప్రకటన వీరిని ఖండించింది. ఈ ప్రకటనను ప్రచురిస్తూ సోవియటు కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రవ్దా' పార్టీ నాయకులు, ప్రభుత్వమూ, ఈ కుళ్ళును వెంటనే కదిగివేయాలని హెచ్చరించింది.

'జన్మభూమి' ధోరణి

లంచగొండులు, స్వలాభపరాయణులైన అధికారుల వాతబడి మనదేశంలో ప్రజలెన్ని పాట్లుపడ్డారో అనుభవంకుది తెలుసు. సోవియటు ప్రభుత్వం తీసుకున్నచర్య, ప్రభుత్వ విధానంపట్ల ప్రజల విముఖతకు నిదర్శనమో, లేక అదేశంలో నిజమైన ప్రజాస్వామ్యం అమలు జరుగుతూవుందనడానికి నిదర్శనమో మన స్వానుభవమే తెలుపగలదు అది ప్రజాస్వామికచర్య అనడానికి భారతీయుడెవ్వడూ సంశయించడు.

కాని, పట్టాభిగారి 'జన్మభూమి', సెప్టెంబరు 25 వ తేదీ సంచికలో 'సమిష్టి వ్యవసాయంపట్ల నిరాసక్తి ముఖ్యం...' అంటూ ఈ వార్తకు పెద్ద శీర్షిక పెట్టింది. కరుడుగట్టిన బ్రిటిష్ కన్సర్వేటివ్ పత్రిక 'లండన్ అబ్జర్వరు' వ్యాఖ్యానాన్ని దీనికి ఆధారంగా తీసుకుంది. "ప్రభుత్వానికి ప్రజలలో కొంత ప్రతికూల భావం ఉంటేది." అంటూ ఈ సామ్రాజ్యవాద పత్రిక సాగించిన వ్యాఖ్యానాన్ని 'జన్మభూమి' ప్రచారం చేసింది.

ఆ వెంటనే 27 వ తేదీ పత్రికలో, 'జన్మభూమి' పెద్ద బోర్డరుకట్టి 'సోవియట్ అధికారుల బర్తరఫ్' అని, అపరాధులయిన అధికారులను తొలగించారన్న వార్తను ప్రకటించింది. ఈ విధంగా, రోజువారీశీర్షికల్లోను, వార్తాప్రచురణ పద్ధతిలోను, సోవియటులో పెద్ద సంక్షోభం పుట్టిందనే అభిప్రాయాన్ని కల్గించడం 'జన్మభూమి' ఉద్దేశమని తోస్తూవుంది.

జమీన్‌రైతు వక్రదృష్టి

రైతుజనోద్ధరణకోసమే అవతరించానని చెప్పుకొనే 'జమీన్‌రైతు' పత్రిక, సెప్టెంబరు 27 వ తేదీ సంచికలో, 'రష్యాలో అశాంతి' అని శీర్షిక పెట్టి, సోవియటు వ్యతిరేకతను వెళ్ళగ్రక్కింది. "రాజకీయాలలో ప్రతిపక్షాల సమయించడం పరిపాటి....ఇదే విధంగా స్టాలిన్ చేస్తున్నాడనడం సత్యదూరం కాదు" అని ఈ పత్రిక వ్యాఖ్యానించింది. సోవియటుపై దుమ్మెత్తి పోయడంతో ఆగలేదీ పత్రిక.

ప్రపంచలో స్వాతంత్ర్య అభివృద్ధి కాముకు లందరూ అతి పవిత్రంగా పరిగణించే ఫ్రెంచి విప్లవాన్ని (1771 వ సంవత్సరంలో జరిగిన) హేళనా అపహాస్యం చేయడానికి ఈ పత్రిక వెనుకాడలేదు. "ఫ్రాన్సు విప్లవ అరాచకకాలంలో రాజు చంపినదాని కంటె ఎక్కువమందిని ప్రజానాయకులే ఒక్కొక్కరు అధికారంలోనికి వచ్చినప్పుడు, ప్రతిపక్షాలను చంపినారు." అని రాసింది. పీడిత మానవజాతి, నిరంకుశపాలకవర్గాలపై పోరాటంలో తొలిశంఖం పూరించింది. ఫ్రెంచి విప్లవంలోనే. ఆ విప్లవాన్ని ఈ విధముగా అపహాస్యం చేయగల 'జమీన్ రైతు' విజ్ఞతను గురించి విమర్శింపనక్కరలేదు

ప్రజలను స్వార్థపరులైన అధికారుల బారి నుండి కరువువాతనుండి కాపాడడానికి సోవియటు ప్రజాప్రభుత్వం తీసుకున్న చర్యలు ఈ పత్రికకు "రాజకీయాల్లో ప్రతిపక్షాలను సమయించడం"గానే కనబడిందంటే ఆశ్చర్యంలేదు.

బాధ్యతలను మరచిన రచయితలపై సోవియటు చర్య

స్వలాభపరాయణులుగా మారిన అధికారులను శిక్షించడమే గాకుండా, సమాజంపట్ల తమ బాధ్యతలను విస్మరించిన కొంతమంది ప్రముఖ రచయితలనుకూడా సోవియటు ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అంతేకాదు. సోవియటు కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ప్రచారశాఖ పత్రికఅయిన 'సంస్కృతి - జీవితము' అనే పత్రిక, ప్రభుత్వ పత్రిక అయిన 'ఇజ్వెస్తియా' సంపాదకవర్గాన్ని తీవ్రంగా విమర్శించింది. ముఖ్యంగా విదేశ వార్తల ప్రచురణ విషయంలో వార్తాసంస్థలు పంపేవాటినీ, అధికార ప్రకటనలను ప్రచురించడమే జరుగుతూందనీ, పాఠకులలో కలిగే సంశయాలను తొలగించడానికిగాని, అంతర్జాతీయ విషయాలనువారు చక్కగా అవగాహన చేసుకోవడానికిగాని తోడ్పడగల వ్యాసాలు వుండడంలేదని ఖండించింది. ఈ విమర్శ సరిఅయినదని గుర్తించి ఇజ్వెస్తియా విదేశవార్తలురాసే సంపాదకుడిని మార్చింది.

సోవియటు సమాజంలో ఎన్నదగిన ఒక ప్రధానాంశము ఈఆత్మవిమర్శ. ఫ్యాక్టరీలు, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు మొదలయిన సంస్థల్లోనేకాకుండా సాహిత్యరంగంలోకూడా ఆత్మవిమర్శఎల్లప్పుడు సాగుతూనేవుంటుంది. ఈఆత్మవిమర్శ సమిష్టిశ్రేయోభివృద్ధికి చాల ప్రధానమని సోవియటు గుర్తించింది. అన్ని విధాల దానిని ప్రోత్సహిస్తూంది. కొద్దిమంది, మిగిలినవారి శ్రమఫలితాన్ని దోచుకోవడమే సమాజధర్మముగాగల ఇతర దేశాల్లో ఇది శూన్యము; నిషిద్ధంకూడా.

రచయితల విషయంలో సోవియటు ప్రభుత్వము చేసినది ఈ ఆత్మవిమర్శే. కాని, "జమీన్‌రైతు" "భావ స్వాతంత్ర్యాన్నరికట్టడము ఈ యుగధర్మం కాదంటూ" విమర్శ సాగించింది. అక్కడనుంచి సోవియటు సమాజంపై కలం సాగించింది. "వ్యక్తులు చిన్నవ్యాపారాలు చేసుకొనవచ్చును. కాని, ఇతరుల కొల్లగొట్టరాదు. అంటే అందరికీ సమానావకాశాలు - అకలిలేని పరిస్థితులు నెలకొన్నవి. కాని, వ్యక్తిస్వాతంత్ర్యం

(మిగతా 11 వ పేజీలో)

రాజులపీడ వదలించుకొన్న బల్గేరియా ప్రజాస్వామిక పంథా

బల్గేరియాలో సెప్టెంబరు 8 వ తేదీన, రాజుల పరిపాలన ఉండాలా లేక ప్రజాస్వామిక ప్రభుత్వం ఉండాలా అన్న సమస్య, ప్లెబిసైట్ (ప్రజాభిప్రాయానికై వోటింగ్) పరిష్కరించింది. ప్రజాస్వామికానికి అనుకూలం 38,01,160 వోట్లు రాచరికానికి అనుకూలం 19,7,176 వోట్లు వచ్చాయి. 1,19,168 [illegible] పనికిరాకుండా పోయాయి. మొత్తం వోటర్ల 100 కి 91 మంది వోటు చేశారు. ఇందులో 00 కి 92 మంది ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పరచాలని కోరుతూ వోటిచ్చారు.

బల్గేరియాను పరిపాలించిన కోబర్గు రాజవంశాన్ని బల్గేరియా ప్రజలెన్నడూ ప్రేమించలేదు. బల్గేరియాలోని కార్మికులు రైతులు, చేతిపనివారు, మేధావులు—అందరూ రాజుపరిపాలనను తీవ్రంగా ద్వేషించుతూ వచ్చారు.

60 ఏండ్లక్రితం విదేశ ప్రభుత్వాలు బల్గేరియా నెత్తిన జర్మను కోబర్గురాజుల పరిపాలనను రుద్దారు. పరిపాలనమూలంగా బల్గేరియా పడిన బాధలిన్నిన్నికాదు. ఫెర్డినాండ్‌రాజూ, అతని కొడుకు బోరిస్‌రాజూ, పౌరసత్వ హక్కులను నాశనంచేశారు. ఫాసిస్టుపోలీసు రాజ్యం ఏర్పరిచారు. దీని ఫలితంగా బల్గేరియా క్లిష్టసమయాలలో మూడుసార్లు మహోపద్రవాలకు గురి అయ్యారు. 1913 బాల్కన్‌యుద్ధంలో బల్గేరియా ఓడిపోయింది. 1914-18 నాటి మొదటి ప్రపంచయుద్ధంలో జర్మనీ తరఫునచేరి ఓడిపోయింది.

యుగోస్లావియా గ్రీసులపై దండెత్తడానికి స్లావ్‌జాతులకు విరుద్ధంగా బల్గేరియా వేదికగా ఈ యుద్ధంలో హిట్లరుకు ఉపయోగపడింది.

1923 మొదలుకొని 1944 సెప్టెంబరువరకు, లక్ష 15 వేలమంది రాచరికనియంతృత్వపు పోలీసుల చేతిలో మరణించారు. లక్ష ఎలభై వేలమంది జైళ్ళలోను, కాన్సెంట్రేషన్ క్యాంపులలోను మ్రగ్గవలసివచ్చింది.

అనేక క్లిష్ట సమయాలలో తమను అధోగతికి తెచ్చిన రాజుల పరిపాలనకు స్వస్తి చెప్పడానికి ప్రజలెంతో ఉత్సాహపడ్డారు. ఫ్రెంచి కార్మిక సంఘ కార్యదర్శి బెనోయిట్ ఫ్రాన్, ఎట్టి నిర్బంధం లేకుండా ప్రజలు ఉత్సాహంగా వోటింగ్‌లో పాల్గొన్నారని తెలియజేశాడు.

ప్లెబిసైట్ (ఎన్నిక) జరిగిన తర్వాత, బల్గేరియా కమ్యూనిస్టు నాయకుడు, బల్గేరియా ప్రజాస్వామికం గురించి ఇలా చెప్పాడు.

"బల్గేరియా ఈనాడు సోవియట్ రిపబ్లిక్ కాదు. ప్రజారిపబ్లిక్. ఈ కొత్త రిపబ్లిక్‌లో ఏపని చేయని సోమరిపోతులైన పెట్టుబడిదారులపాత్ర ఏమీవుండదు. సమాజంలో ఎక్కువ పనిచేసే కష్టజీవులకు అందులో ప్రముఖపాత్ర వుంటుంది. ఎలాంటి నియంతృత్వమూవుండదు. కొత్త రిపబ్లిక్‌యొక్క ముఖ్య ఆశయాలను దిమిట్రాఫ్ ఇలా వివరించాడు.

(1) ప్రజా రిపబ్లిక్ ఏర్పడుతుంది. కాని అది పెట్టుబడిదారీ రిపబ్లిక్‌కాదు. శాసనబద్ధమైన పరిపాలనవుంటుంది. కాని పెట్టుబడిదారుల పలుకుబడివుండదు.

(2) చెమటోడ్చి సంపాదించు కొన్న ఆస్తికి సంరక్షణవుంటుంది; కాని కార్మికులను దోపిడిచేసే పెట్టుబడికి స్థానంలేదు.

(3) ఫాసిజంగాని,రాచరికంగాని, జాతీయ దురహంకారంతో గూడిన రాజ్యాంగంగాని తిరిగి ఈ దేశంలో తల యెత్తనీయరాదు.

(4) బల్గేరియా స్వతంత్రరాజ్యంగా ఉంటుంది.

(5) స్లావ్ జాతులను ఐక్యపరచుటలో, సోదరభావం ప్రదర్శించుటలో ముఖ్యంగా పని చేస్తుంది. బాల్కన్ దేశాలలోను, యూరపులోను శాంతి ప్రజాస్వామ్యాలకోసం పాటుబడుతుంది.

బల్గేరియాలో [illegible] ఎన్నిక [illegible]

[illegible]

[illegible] బడినవారు.

బర్మాలో నూతన ప్రభుత్వం

ప్రజాఉద్యమాన్ని అణచుటకు సామ్రాజ్యవాదుల చేతుల్లో ఆయుధంగా ఉపయోగపడుతుంది

(పీపుల్స్ ఏజ్ సంపాదకీయం)

ఈ మధ్యనే బర్మాగవర్నరు కొత్తగా ఒక కార్యనిర్వాహకవర్గాన్ని నియమించాడు. అందులో మొత్తం 11 గురు సభ్యులుంటారు. వీరిలో 6 గురు ఫాసిస్టువ్యతిరేక స్వాతంత్ర్య సమితి సభ్యులు. ఈ సంస్థ బర్మాలోని ప్రజా సంస్థలన్నింటిలోను పెద్దది.

బర్మా స్వాతంత్ర్య సమరంలో ఇదొక "ప్రధాన ఘట్టం" అంటూ చాలమంది దీన్ని ప్రశంసిస్తున్నారు.

ఈ కొత్త కార్యనిర్వాహకవర్గం ఏ పరిస్థితుల్లో నియమింపబడిందో, చూదాం. సెప్టెంబరు 20 వతేదీని బర్మా అంతటా ప్రజలు తిరుగుబాటుకు సిద్ధంగావున్నట్లు, "గ్లోబ్" వార్తాసంస్థ విలేఖరి వ్రాశాడు.

సామ్రాజ్యవాదులకు గుండెదడ ప్రారంభమైంది. మిత్రరాజ్యసర్వసేనాని, స్టాపర్డ్, సింగపూర్‌నుంచి రంగూన్‌కు పరుగెత్తాడు.

దాదాపు అన్ని పరిశ్రమల్లోను వేలాది కార్మికులు సమ్మెచేశారు. రైల్వేకార్మికులు, పోస్టల్‌పనివారు, మ్యునిసిపల్ కార్మికులు - అంతా సమ్మెలో పాల్గొన్నారు. పోలీసులు ప్రభుత్వోద్యోగులు కూడా సమ్మె ప్రారంభించారు. బర్మాచరిత్రలో ఇదే మొట్టమొదటి సర్వవ్యాపిత సమ్మె. రాజ్యాంగ యంత్రమే "స్తంభించి పోయేటట్లుందని" అసోసియేటెడ్ ప్రెస్ వార్త.

పల్లెటూళ్ళలో కూడా, అసంతృప్తిజ్వాలలు మిన్నుముట్టాయి. స్థానికాధికారులకూ - ప్రజలకూ మధ్య ఘర్షణలు ప్రారంభమయాయి. వీటికి పాలకవర్గం "దోపిడి" అని పేరు పెట్టింది.

సెప్టెంబరు 20 వ తేదీనాటికి బర్మాప్రజలు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని నాశనం చేయుటకు బ్రహ్మాండమైన తిరుగుబాటు ప్రారంభించారు. సామ్రాజ్యవాదుల రాజ్యాంగ యంత్రం ఎప్పుడు పడిపోతుందా - అనే టట్లుంది.

బ్రిటిష్ పరిపాలన నశించే కాలం

ఈ విధంగా, బర్మా ప్రజలు ఒక్కుమ్మడిగా ప్రభుత్వాన్ని పడగొట్టేటందుకు ఉరకలు వేసుకుంటూ ముందుకు రావడంచూచి, గవర్నరు ప్రజా నాయకుల్ని తన కార్యనిర్వాహకవర్గంలో చేరవలసిందని ఆహ్వానించాడు. ప్రమాద పరిస్థితినుంచి రక్షించుకొనేటందుకు ప్రజానాయకుల సహాయం సామ్రాజ్యవాదులకు తప్పనిసరి అయింది. వారి సహాయం లేకపోతే, దేశాన్ని పాలించడమే అసాధ్యం

ఈ విషయంలో బ్రిటిష్ పాలకవర్గం తన అభిప్రాయాన్ని నెరవేర్చుకొన్నదనడంలో ఎట్టి సందేహంలేదు.

దేశరక్షణ, విదేశాంగశాఖ, కూడ అతనివే. బర్మా సరిహద్దులో నివసించే కొండజాతి ప్రాంతాలన్నీ గవర్నరు పాలనక్రిందే వుంటాయి. బ్రిటిషు సేనలు బర్మాలోనే వుంటాయి.

ఆర్థిక వ్యవహారాలలో కూడా నూతన ప్రభుత్వానికి పెత్తనం వుండదు. అంత్య నిర్ణయం బ్రిటిష్‌ప్రభుత్వపు చేతుల్లోవుంది

జనరల్ అంగ్‌సాన్ బర్మా గవర్నరు కౌన్సిల్‌లో ఒక సభ్యుడుగా మాత్రమే వుంటాడు అనగా, అతడు సలహాలు మాత్రమే యివ్వాలి. ఏశాఖమీదా అతనికి అధికారం వుండదు. విదేశాంగశాఖపైన, దేశరక్షణశాఖపైన, అతడు గవర్నరుకు సలహాలుమాత్రం యిస్తూవుంటాడు.

ప్రభుత్వంతో ప్రజానాయకుల రాజీ

ఇట్టిషరతులతో బర్మాఫాసిస్టు ప్రతికూల సమితినాయకులు అధికారం స్వీకరించారు.

కొద్దిరోజులక్రితమే జనరల్ అంగ్‌సాన్ బర్మా ప్రజల వాంఛలను తెలియచేస్తూ చేసిన ప్రకటనలకు యీ రాజీ ప్రత్యక్ష విరుద్ధం. 6 వారాలక్రితం, బర్మాకు సంపూర్ణాధికారం ఉండే జాతీయప్రభుత్వం కావాలనీ, యుక్తవయస్కులందరిచేత ఎన్నుకోబడే ప్రజాపరిషత్తు నిర్మింపబడాలనీ అంగ్‌సాన్ స్పష్టపరచాడు.

ఫాసిస్టు ప్రతికూలసమితి నాయకులు వారి అనుచరులు, బహుశా, ప్రభుత్వాధికారంలో ఉండే పాలకవర్గంమీద ఒత్తిడి తెచ్చి శాంతియుతంగా సంపూర్ణస్వాతంత్ర్యం సంపాదించవచ్చునని ఆశించియుండవచ్చు. కాని, ఇది వట్టిభ్రమ. త్వరలోనే ఆ భ్రమ పటాపంచలవుతుంది ప్రజల అత్యవసర సమస్యలను—ముఖ్యంగా కార్మికుల, రైతుల కోర్కెలను — పరిష్కరించగల అధికారం ఈ నాయకులకు ఉండదు. బర్మాలో నేడు పెద్ద వెల్లువగా పొంగిపొరలుతూన్న విప్లవోద్యమాన్ని అణచడంకోసం,సామ్రాజ్యవాదుల చేతుల్లో ఒక సాధనంగా మాత్రం ఈ ప్రభుత్వం ఉపయోగపడుతుంది. అంటే ప్రజా వాంఛలకు ద్రోహంచేయడమే జరుగుతుంది.

ఇలాంటిపరిస్థితుల్లో, తాన్-తూన్, తీన్‌పేల నాయకత్వం క్రింద నున్న కమ్యూనిస్టు గ్రూపు (అసలు కమ్యూనిస్టుపార్టీని బర్మా ప్రభుత్వం నిషేధించింది.) కొత్త ప్రభుత్వములో చేరడం చాలా ఆశ్చర్యంగాఉంది. ఇలా చేరడంవల్ల, ఆ గ్రూపు బర్మా ప్రజల స్వాతంత్ర్య పోరాటంనుంచి దూరమయిందన్నమాట. శాంతియుతంగా బర్మాకు స్వాతంత్ర్యం లభిస్తుందని భ్రమపడే అంగ్‌సాన్‌తో కలిసిపోయిందన్నమాట.

బర్మా ప్రజలు నేడు అతిక్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నారు.

జపాన్ ఫాసిస్టుల నిరంకుశత్వాన్ని [illegible]ర్యంగా ఎదుర్కొని, ఫాసిస్టు ప్రతికూల సమితి నిర్మాణానికి బీజాలు నాటిన కమ్యూనిస్టుపార్టీ ఈరోజున రెండుగా చీలిపోయింది.

ఇప్పుడైనా, మించిపోయిందిలేదు. చీలిన కమ్యూనిస్టుపార్టీ తిరిగి ఐక్యతను [illegible]ంచి, సంస్కరణ విధానంతో తెగతెంపులు చేసుకోవలసియుంది,ప్రజా వెల్లువకు [illegible] వహించి, నడపవలసియుంది.

ఇరాన్ ప్రభుత్వాన్ని కూల్చుటకు బ్రిటన్ కుట్రలు

మాస్కో, అక్టోబరు, 3

దక్షిణ ఇరాన్‌లో ఖుషైర్ అనే రేవుపట్టణంలో తిరుగుబాటు వచ్చిందని ఇటీవల ఒక రాయిటర్ వార్త, అది, అజర్‌బైజాన్‌లో పంటిప్రజా పోరాటమన్నట్లు రాయిటరు చిత్రించింది.

దీని అసలు రహస్యాన్ని సోవియటు పత్రిక 'ప్రవ్దా' ఈవేళ బయటపెట్టింది. ఈ తిరుగుబాటు అక్కడి బ్రిటిషు రాయబారులు రెచ్చగొట్టిందే అని ఈపత్రిక ప్రకటించింది. అహ్వాజ్‌లో బ్రిటిష్‌ప్రభుత్వ ప్రతినిధిఅయిన ట్రాట్ బ్రిటిషుపెట్టుబడిదారులకు అమ్ముడుపోయిన కొంతమంది ఇరాన్ అభివృద్ధి నిరోధకులతో కలిసి కుట్రచేసి ఈ తిరుగుబాటు రెచ్చగొట్టారంది.

"ఈ తిరుగుబాటుకు తగిన పన్నాగాలను చేయడానికి ట్రాట్ సెప్టెంబరులో ఇస్ఫహాన్ వెళ్ళాడు. అక్కడొక రహస్య సమావేశం జరిగింది. అక్కడి బ్రిటిష్ ప్రతినిధి ఆయిన గాల్ట్ నలుగురుఇరానీజమీందారులు అందులో పాల్గొన్నారు. బాక్టియారితెగచేత తిరుగుబాటు చేయించి ఇస్ఫహాన్ను పట్టుకొని అక్కడనుండి, దక్షిణ ఇరాన్ చమురు పరిశ్రమ ప్రదేశమైన ఖుజిస్తాన్‌మీదికి నడిపించాలని ప్లాను వేశారు.

"ఆదేసమయంలో క్వాష్కై తెగనుపొద్ది, కెర్మాన్ రాష్ట్రంమీదికి నడపాలనివీరి ప్లాను.

"ఈ రాష్ట్రాలనుస్వతంత్ర రాష్ట్రాలని ప్రకటించి, టెహరాన్‌లోని అభివృద్ధితరమైన సుల్తానే ప్రభుత్వాన్ని పడగొట్టాలని వీరి ఆశయం.

"ఈ తిరుగుబాటుకు కావలసిన ఆయుధ సామాగ్రినంతటినీ బ్రిటిష్‌వారు సప్లయిచేశారు. ఇరాన్ సేనలోని బ్రిటిష్ ఏజంట్లు కూడా దీనిలో పాల్గొంటున్నారు."

పైన పేర్కొన్న ఇద్దరు బ్రిటిష్ ఉద్యోగులను తొలగించవలసిందని ఇరాన్ ప్రభుత్వం ఆందోళన చేస్తూంది.

ఇరాక్‌కు భారతసేనలు

కొత్తగా 1200 మందిని పంపారు

లండన్, అక్టోబరు 3

ఒకవైపు బ్రిటిష్ పాలకవర్గం ఇండియానుంచి బ్రిటిష్‌సేనను పంపివేయ నిరాకరిస్తోంది. మరొకవైపు మన పొరుగు రాజ్యాల స్వాతంత్ర్యాన్ని అపహరించడంకోసం భారతసేనలను పంపుతోంది.

గత కొద్దిరోజులలో మొత్తం 2400 మంది సైనికుల్ని - వీరిలో భారతీయులు, బ్రిటిషు వారు కూడా ఉన్నారు - ఇరాక్ రేవుపట్టణమైన బస్రాకు పంపినట్లు ఇక్కడి విదేశాంగ కార్యాలయంలో ఒక ఉద్యోగి తెలియజేస్తున్నాడు. ఇవి అదనపుసేనలు కావని, బస్రాలో ఇంతవరకూఉన్న సేనలను వెనక్కు పంపి, వారిస్థానే ఉంచడానికి పంపుతున్నామనీ అతడు తెలియజేశాడు. కాని ఎందుకు భారత సైనికుల్నిబస్రాకుపంపవలసివచ్చిందో తెలియజేయలేదు.

లోగడ ఇరాన్ ప్రజల స్వాతంత్ర్యోద్యమాన్ని అణచేందుకు చాలామంది సైనికుల్ని బ్రిటిష్ ప్రభుత్వం ఇరాన్‌దగ్గరున్న బస్రాకు పంపింది. బ్రిటిష్‌వారిహక్కుల్ని రక్షించేటందుకు వాటినిపంపుతున్నామని అధికారవర్గాలు ప్రకటించాయి బ్రిటిష్‌హక్కుల్ని రక్షించుకొనేటందుకు భారతీయుల్ని సాధనంగా ఉపయోగించుకొంటున్నారనేది స్పష్టమవుతోంది.

మొత్తం 2400 మంది సైనికులలో భారతీయులు 1200 మంది ఉన్నారని బొంబాయి వార్తలవల్ల తెలుస్తోంది. ఇదివరకే 80 వేలమంది భారత సైనికులు ఇరాక్‌లో ఉన్నారు.

ఐస్లాండులో అమెరికా విమాన కేంద్రాలు

లండన్, అక్టోబరు 2

ఐస్లాండులో తమకు విమాన కేంద్రాలు కట్టుకునే సదుపాయాలు కలిగించవలసిందని కోరుతూ అమెరికా ప్రభుత్వం ఐస్లాండు ప్రభుత్వానికొకజాబు పంపింది. బ్రిటిష్ ప్రభుత్వం ఈకోరికను బలపరిచింది. ఈవిమానాశ్రయాలకు సంబంధించిన నిపుణులను, సిబ్బందినికూడా వుంచుకోనివ్వాలట.

ఇదంతా, ఆక్రమణకాలంలో జర్మనీతో విమాన రాకపోకల సౌకర్యంకోసమేనట.

(10 వ పేజీ తరువాయి)

లేదన వచ్చును. ఇది నియంతపాలనలో ప్రథమసూత్రం' అని పెలవిచ్చింది.

ఒకరు ఒకరిని కొల్లగొట్టరాదని 'జమీన్ రైతు' ఒప్పుకోకతప్పలేదు. అందరికి సమానావకాశాలున్నాయంది. ఆకలిలేని పరిస్థితులున్నాయంది. ఇకవ్యక్తి స్వాతంత్ర్యంలేదు అనడం ఎంత తెలివైనదో జమీన్‌రైతుకే తెలియాలి పైనుదహరించినవన్నీ ఒకసత్యాన్ని చాటుతున్నాయి. అధికార దుర్వినియోగానికి సమిష్టి శ్రేయస్సుకు భిన్నంగా ప్రవర్తించడానికి ఎవరికీ స్వాతంత్ర్యంలేదు; సమాజంపట్ల తమ బాధ్యతలను విస్మరించడానికి రచయితలకు స్వాతంత్ర్యంలేదు; పాఠకులను అయోమయావస్థలో ముంచడానికి పత్రికలకు స్వాతంత్ర్యంలేదు. అయితే సోవియటులో ఇలాంటి కట్టుదిట్టాలుండడం నియంతృత్వ లక్షణమని ప్రజా శ్రేయస్సును కోరేవారెవరయినా అనగలరా?

తెలుపును నలుపుచేయడానికి'జన్మభూమి' 'జమీన్‌రైతు' లాంటి పత్రికలు, వాటి వెనుకనున్న వ్యక్తులు ఎంత ప్రయత్నించినా లాభంలేదు. 'సోవియటులో కల్లోలం బయలుదేరింది' ఇక అది కూలిపోతుందని వగటికలలు కనవచ్చు. కాని, సోవియటు ప్రభుత్వం, ప్రజ సమిష్టి శ్రేయస్సుకు వ్యతిరేకంగా పోదలచిన వారిపై ఎప్పటికప్పుడు తగుచర్య తీసుకొనడంవల్ల, సోవియటు ప్రజలు మరింత ముందుకు పోతున్నారు. సోవియటు రాజ్యం మరింత బలపడుతూంది. లోగడ ట్రాట్‌స్కీ వాదులను, ఆటుతర్వాత విదేశాలకు అమ్ముడుపోయినవారినీ తుడిచివేయడంవల్లనే, సోవియటుకు మొన్నటి యుద్ధంలో బలపత్తరమైన నాజీమూకలను ఎదిరించి ఓడించగల శక్తి కలిగింది. ఇప్పటి చర్యలవల్ల కూడా సోవియటు ప్రజాశక్తి ఇనుమడిస్తుందేగాని, ఏమాత్రం సన్నగిలదు.

సోవియటు ఆదర్శం

అంతేకాదు, స్వార్థపరులైన ఉద్యోగుల, తిండిదొంగలవల్ల యమయాతనల ననుభవించే ప్రజలకు విముక్తి కలిగించడానికి సోవియటు చక్కని ఆదర్శం చూపింది.

రచయితలకు, పత్రికలకు ప్రజలతో సన్నిహిత సంబంధం కలిగించడంలో సోవియటు అపూర్వమైన ఆదర్శం చూపుతూంది.

ఈనాడు ఢిల్లీలోవున్నది కాంగ్రెసుప్రభుత్వం. రాష్ట్రాల్లో కాంగ్రెసు మంత్రివర్గాలున్నాయి. జాతీయ పత్రికలని చెప్పుకొనేవి, మన ప్రజలకుకూడా ప్రజాకంటకుల బారినుండి విముక్తి కలిగేలా ఆందోళనచేసి, తన నిజాయితీని రుజువుచేసుకోవాలి. కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలు తగుచర్య తీసుకొనేలా చేయాలి.

అలా చేయకుండా, ప్రతి అంశంమీదా సోవియటును ఆడిపోయడం, సోవియటుకు వ్యతిరేకంగా 3 వ ప్రపంచ యుద్ధానికి కాలుదువ్వుతున్న సామ్రాజ్యవాదులకు, వారి తొత్తులయిన పత్రికలకు మాత్రమే తగును.



పోలీసులచే ధ్వంసంచేయబడిన ఎస్. ఐ. ఆర్. కార్మిక సంఘ కార్యాలయం



నాశనం గావింపబడిన మైక్ సామాగ్రి. గాంధీజీ బొమ్మనుకూడా చింపివేశారు



సమ్మె మిటీ ఆఫీసులో ... వాలను, గోడగడియారాన్ని పగులగొట్టారు. ఫైళ్ళు చింపివేశారు.



వాలంటీర్ల గది - సామానంతా చిందరవందర చేశారు.



Edited, Printed & Published by Kataragadda Ratnagopalarao at the Prajasakti P

END OF ISSUE